# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 127 ఆదివారం 02 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## పెరగనున్న గ్యాస్ ధర

**న్యూఢిల్లీ, జూలై 1:**

సామాన్యుడు ఈ నెలలోనూ వంట గది మంటను భరించాల్సిందే. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (వాఓఅలు) ఈసారి కూడా కొంచమైనా కనికరం చూపలేదు. ఓవైపు కిరాణా సరుకులు, మరోవైపు కూరగాయల రేట్లు కొండెక్కి కూర్చున్నాయి. కనీసం గ్యాస్ రేట్లయినా తగ్గుతాయేమోనని ఆశగా ఎదురు చూసిన దేశ జనానికి తీవ్ర నిరాశ తప్పలేదు. ఎల్‌పీజీ సిలిండర్‌ల కొత్త రేట్లను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్ ప్రకారం, 14.2 కిలోల సిలిండర్, 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరలో ఎటువంటి మార్పు చేయలేదు. అయితే, ఈ రేట్లు ఇప్పటికే పీక్ స్టేజ్‌లో ఉన్నాయి, సాధారణ ప్రజలకు మోయలేని భారంగా తయారయ్యాయి.వాఓఅలు ప్రతి నెలా 1వ తేదీన కొత్త గ్యాస్ రేట్లను ప్రకటిస్తుంటాయి. అంతర్జాతీయ స్థాయిలో ధరలు భారీగా తగ్గినా, మన దేశంలో మాత్రం

02

## ఎలక్టోరల్ బాండ్ల జారీకి ఆమోదం

**న్యూఢిల్లీ, జూలై 1:**

ఈ ఏడాది చివర్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల జారీకి ఆమోదం తెలిపింది. దీంతో రాబోయే రెండు నెలల్లోనే ఆయా రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగనుంది. అయితే రాజకీయ విరాళాలకు సంబంధించిన విషయంలో పారదర్శకత తీసుకురావడంతో పాటు.. క్యాష్ డొనేషన్లను అరికట్టడం కోసమే ఈ ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ కీలక ప్రకటన చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 29 అధికృత బ్యాంకు



శాఖల ద్వారా జూలై 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఈ బాండ్లను విక్రయించనున్నట్లు తెలిపింది. లక్నో, బెంగళూరు, డెహ్రాడూన్, గాంధీనగర్, చెన్నై, ముంబయి వటి తదితర నగరాల్లో ఉన్న ఈ బ్యాంకు శాఖల ద్వారా ఈ ఎలక్టోరల్

02

## మంటలకు బస్సు ఆహుతి

**25 మంది సజీవదహనం**

**అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లు తీవ్ర విచారం**

**ముంబై జూలై 1**

మహారాష్ట్రలోని బుల్దానా సమీపంలో చాలా దారుణం జరిగింది. సమృద్ధి మహామార్గ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణిస్తున్న ఓ బస్సు అగ్ని ప్రమాదానికి గురికావడంతో 25 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ బస్సులో 33




02

## నెల్లూరు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

**నెల్లూరు, జూలై 1:**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు చాలా నెలల సమయం ఉంది.. అయినప్పటికీ.. ప్రధాన పార్టీలు తగ్గేదేలే అంటూ.. ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభించాయి. ఓ వైపు అధికార పార్టీ వైసీపీ, మరోవైపు టీడీపీ, జనసేన ఇప్పటినుంచే ప్రజలకు చేరువయ్యేందుకు వెళు_న్నాయి. ఈ క్రమంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు.. నెల్లూరు రాజకీయాలను మరింత హీటెక్కించింది. నెల్లూరు సిటీలో పోటీకి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సవాళ్లు.. ఎమ్మెల్యే



ఆనం రాంనారాయణ ప్రతిసవాళ్లు.. ఇలా వారం నుంచి రాజకీయాలు మరింత వేడెక్కాయి. వీరిద్దరి హాట్ కామెంట్ల మధ్య టీడీపీ అధిష్టానం అభ్యర్థిని

02

## యూఎస్, చైనాలతో పోటీ పడుతున్న హెచ్ డీ ఎఫ్ సీ

**ముంబై, జూలై 1:**

ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంక్‌ల సరసన హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌ల విలీన సంస్థ చేరింది. శనివారం నుంచి విలీన సంస్థ పనిచేయడం ప్రారంభించింది, జులై 13 న హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు మార్కెట్ నుంచి డీలిస్ట్ కానున్నాయి. కొత్త హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద బ్యాంక్‌గా మారనుంది. యూఎస్, చైనా బ్యాంకులకు ఛాలెంజ్ చేసే స్థాయికి ఎదగనుంది. మార్కెట్ క్యాప్ ప్రకారం, గ్లోబల్‌గా టాప్ బ్యాంక్‌గా జేపీ మోర్గాన్ చేజ్ ఉంది. ఆ తర్వాత ప్లేస్‌లో ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా, బ్యాంక్ ఆఫ్ అమెరికా




02

## రైల్వే అండర్ బ్రిడ్జ్ కు భూమి పూజ



**డోన్**

డోన్ పట్టణంలో రూ.12 కోట్లతో నిర్మించనున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శనివారం భూమి పూజ నిర్వహించారు. రూ.5.5 కోట్లతో నిర్మించిన కొత్త పురపాలక పరిపాలన భవనం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన చేతుల మీదుగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి న మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,

02

## డయాగ్నాస్టిక్స్ పరీక్షలను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్**

కోండాపుర్ జిల్లా హాస్పిటల్ వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డయాగ్నొస్టిక్ ద్వారా అందించే 134 పరీక్షలను వర్చువల్ మోడ్ లో మంత్రి హరీశ్ రావు శనివారం ప్రారంభించారు. మంత్రి హరిష్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 8 డయాగ్నిస్టిక్ సేంటర్ లు ,16 రేడియాలజి సేంటర్ లను ప్రారంబించడం జరిగింది. తెలంగాణ డయాగ్నిస్టిక్ ద్వారా ఇప్పటి వరకు యాబై నాలుగు పరిక్షలు చేస్తుంటే ఇక నుంచి నూట యాబై నాలుగు పరిక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. పరిక్ష ఫలితాలను పేషంట్ మైబైల్ లకు డాక్టర్ లకు పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ హస్పిటల్ లలో టిఫా స్కాన్ లు ,టుడికోం రేడియాలజి ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రపంచ వైద్యులు దీనోత్సవం పురస్కరించుకుని వైద్యులకు అయన శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వ హస్పిటల్ లలో పని చేస్తున్న వైద్యులు చాలా కష్టపడ్డారు. ప్రభుత్వ వైద్యులు రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన తెలంగాణ మార్చారు. ప్రభుత్వ హస్పిటల్ లను కార్పోరేటర్ హాస్పిటల్ లకు ధీటుగా మారాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు పేద ప్రజలను ప్రభుత్వ హస్పిటల్ లకు



# మంటలకు బస్సు ఆహుతి

(మొదటిపేజీ తరువాయి)

మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. గాయపడినవారిని బుల్దానా సివిల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నట్లు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ బాబూరావు మహాముని మీడియాకు తెలిపారు. నాగపూర్ నుంచి శుక్రవారం రాత్రి బయల్దేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పుణే వెళుతుండగా, శుక్ర–శనివారం మధ్య రాత్రి రెండు గంటల సమయంలో బుల్దానా జిల్లాలోని సింఖేద్రజ సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఈ బస్సులో 33 మంది ప్రయాణికులు ఉన్నారని, 25 మంది ప్రాణాలు కోల్పోయారని, గాయపడినవారిని బుల్దానా సివిల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నామని తెలిపారు. బుల్దానా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ కడస్నే మాట్లాడుతూ, ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ బస్సు టైరు పేలిపోవడంతో ఓ స్తంభానికి ఢీకొట్టిందని, అనంతరం డివైడర్‌ను ఢీకొట్టడంతో బస్సు తలక్రిందులైందని, వెంటనే అగ్నిప్రమాదానికి గురైందని చెప్పారు. ఈ బస్సు డ్రైవర్ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలిపారు.

అమిత్ షా ప్రగాఢ సంతాపం

ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబ సభ్యులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. గాయపడినవారికి చికిత్స చేయిస్తున్నట్లు చెప్పారు. "మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం హృదయవిదారకం. ఈ భయానక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో సంఘీభావం తెలుపుతున్నాను. గాయపడినవారికి ప్రభుత్వ యంత్రాంగం సత్వర చికిత్స అందిస్తోంది. గాయపడినవారు వేగంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ట్వీట్ చేశారు.

### యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ ప్రమాదంపై స్పందించారు. ముంబై–నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ బస్సులో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా విచారకరమని, మనసును కలచివేస్తోందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు సద్గతులు కలగాలని, గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఎలక్టోరల్ బాండ్ల జారీకి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

బాండ్లను విక్రయించనున్నారు. మరో ముఖ్య విషయం ఏంటంటే జారీ చేసిన నాటి నుంచి కేవల 15 రోజుల వరకు మాత్రమే ఈ బాండ్లు చెల్లుబాటులో ఉంటాయి. ఒకవేళ 15 రోజు తర్వాత డిపాజిట్ చేసినా అవి చెల్లుబాటు కావు. అయితే 2018 మార్చి 1 నుంచి 10 వ తేది మధ్య ఎలక్టోరల్ బాండ్లను జారీ చేశారు. దేశ పౌరులు, దేశంలో ఉండే కంపెనీలు ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. లోక్‌సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో 1 శాతం కంటే ఎక్కువ శాతం పొందిన రాజకీయ పార్టీలకు మాత్రమే ఈ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది.

# పెరగనున్న గ్యాస్ ధర

(మొదటిపేజీ తరువాయి)

గ్యాస్ రేట్లను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తగ్గించడం లేదు. గతంలో వచ్చిన నష్టాలను సర్దుబాటు చేసుకుంటున్నామని, అందువల్లే రేట్లు తగ్గించడం కుదరదని చెబుతున్నాయి. ఈ ఏడాది మే, జూన్ నెలల్లో కలిపి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రేటును రూ.255.50 మేర ఓఎంసీలు తగ్గించాయి. అయితే, అంతకుముందు మార్చి 1వ తేదీన ఒక్కో వాణిజ్య సిలిండర్ రేటును ఒక్కసారే రూ.350.50 పెంచాయి. దేశ రాజకీయ రాజధాని దిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ (బ్లూ సిలిండర్) రేటు రూ. 1773గా ఉంది. దేశ రాజకీయ రాజధాని ముంబైలో రూ. 1,725, కోల్‌కతాలో రూ. 1,875.50, చెన్నైలో ధర రూ. 1,937 వద్ద ఉన్నాయి. సామాన్యులు ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను ఈ ఏడాది మార్చి నెలలో రూ. 50 పెంచిన ఓఎంసీలు, ఆ తర్వాత ఇక తగ్గించలేదు. ప్రస్తుతం, దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ (రెడ్ సిలిండర్) ధర హైదరాబాద్‌లో రూ. 1,155గా ఉంది. దిల్లీలో రూ. 1,103, ముంబైలో రూ. 1,102.5, చెన్నైలో రూ. 1,118.5, బెంగళూరులో రూ. 1,105.5, శ్రీనగర్‌లో రూ. 1,219, లెహ్‌లో రూ. 1,340, ఐజ్వాల్‌లో రూ. 1,260, భోపాల్‌లో రూ. 1,108.50, జైపుర్‌లో రూ. 1,106.50, బెంగళూరులో రూ. 1,105.50 గా ఉంది. దేశంలోని మిగిలిన నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. 16.2 కేజీల దేశీయ ఎల్‌పీజీ సిలిండర్ ధర పట్నాలో రూ. 1,201, కన్యాకుమారిలో రూ. 1,187, అండమాన్‌లో రూ. 1,179, రాంచీలో రూ. 1,160.50, డెహ్రాడూన్‌లో రూ. 1,122, ఆగ్రాలో రూ. 1,115.5, చండీగఢ్‌లో రూ. 1,112.5, అహ్మదాబాద్‌లో రూ. 1,110, సిమ్లాలో రూ. 1,147.50, లఖ్‌నవూలో రూ. 1,140.5 చొప్పున విక్రయిస్తున్నారు. రవాణా ఛార్జీలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల వల్ల ఒక్కో రాష్ట్రంలో సిలిండర్ రేట్లు ఒక్కోలా ఉంటాయి.

# యూఎస్, చైనాలతో పోటీ పడుతున్న హెచ్ డీ ఎఫ్ సీ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ? హెచ్‌డీఎఫ్‌సీ విలీన సంస్థ నాలుగో ప్లేస్‌కు చేరుకుంది. కిందటేడాది ఏప్రిల్ 4 న దేశ కార్పొరేట్ సెక్టార్‌లోనే అతిపెద్ద డీల్ కుదిరిన విషయం తెలిసిందే. హోమ్‌లోన్లను ఇచ్చే అతిపెద్ద ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టేకోవర్ చేసింది. ఈ డీల్ విలువ 40 బిలియన్ డాలర్లు. ఈ రెండు సంస్థలు విలీనంతో 172 బిలియన్ డాలర్ల విలువైన బ్యాంక్ క్రియేట్ అయ్యింది ఈ బ్యాంక్ అసెట్ వాల్యూ రూ.18 లక్షల కోట్లు. హెచ్‌డీఎఫ్‌సీని విలీనం చేసుకున్న తర్వాత ఏర్పడిన కొత్త హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పనులు ప్రారంభించింది. ఈ బ్యాంక్ కస్టమర్ల బేస్ 12 కోట్ల ఇండివిడ్యువల్స్. ఇది జర్మనీ మొత్తం జనాభా కంటే ఎక్కువ. అంతేకాకుండా కొత్త హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచ్ నెట్‌వర్క్ 8,300 కు పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 1,77,000 కు చేరుకుంది. మార్కెట్ క్యాప్ పరంగా చూస్తే, కొత్త హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సిటీ గ్రూప్, హెచ్‌ఎస్‌బీసీ హోల్డింగ్స్ పీఎల్‌సీ వంటి టాప్ గ్లోబల్ బ్యాంకులను దాటేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి అతిపెద్ద డొమెస్టిక్ బ్యాంకులకు అందనంత ఎత్తుకు చేరుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని బ్యాంకులు మాత్రమే ఇంత పెద్ద సైజ్‌లో ఉండి, ఇంకో నాలుగేళ్లలో రెండింతలు వృద్ధి సాధించే సత్తా ఉన్నవి' అని మాకెరీ గ్రూప్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సురేష్ గణపతి బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కొత్త హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏడాదికి 18%?20 % వృద్ధి చెందుతుందని అన్నారు. బ్యాంక్ లాభాలు మరింత పెరిగే ఛాన్స్ ఉందని, తన బ్రాంచ్ నెట్‌వర్క్‌ను డబుల్ చేసుకునే ప్లాన్‌లో ఉందని పేర్కొన్నారు. డిపాజిట్లను ఆకర్షించడంలో ఇతర బ్యాంకులను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అధిగమిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీని విలీనం చేసుకోవడంతో బ్యాంక్ డిపాజిట్లు మరింత పెరుగుతాయి. ఇంకా హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లలో 70 శాతం మందికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అకౌంట్ లేదని అంచనా. దీంతో బ్యాంక్ కొత్త కస్టమర్లు భారీగా పెరగనున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఇన్వెస్టర్లు కూడా భారీగా ఉన్నారు. యూఎస్ బ్యాంక్ జేపీ మోర్గాన్ చేజ్ తర్వాత ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ఉన్న బ్యాంక్‌గా హెచ్‌డీఎఫ్‌సీ నిలిచింది. బ్లూమ్‌బర్గ్ ఇండెక్స్ ప్రకారం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల పెర్‌పెచ్యువల్ డాలర్ల నోట్ (బాండ్లు) లు ఈ ఏడాది ఇన్వెస్టర్లకు 3.1 శాతం రిటర్న్ ఇచ్చాయి. అదే గ్లోబల్ బ్యాంకులు మాత్రం సగటున 3.5 శాతం లాస్ నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 5 శాతం పెరిగాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు, గ్రూప్ కంపెనీలకు మధ్య సంబంధాలు మెర్జర్ తర్వాత మరింత బలపడతాయని హెచ్‌డీఎఫ్‌సీ ఛైర్మన్ దీపక్ పరేఖ్ అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ శనివారం నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో విలీనం కానుండడంతో షేర్ హోల్డర్లకు కంపెనీ ఛైర్మన్‌గా తన చివరి మెసేజ్‌ను ఇచ్చారు. హెచ్‌డీఎఫ్‌సీ హోమ్ లోన్ కస్టమర్లకు ఇతర ఫైనాన్షియల్ ప్రొడక్ట్‌లను అమ్మడానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు వీలుంటుందని దీపక్ పరేఖ్ పేర్కొన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌తో ఈజీగా ఈ పనిచేయడానికి వీలుంటుందని చెప్పారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు ఉన్న అతిపెద్ద నెట్‌వర్క్‌తో హోమ్‌లోన్లను పెంచుకోవడమే కాకుండా, గ్రూప్ కంపెనీలకు ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. తాను రిటైర్ అయ్యే టైమ్ వచ్చిందని, బ్యాంక్ ఫ్యూచర్‌పై ఎక్సైటింగ్‌గా ఉన్నానని అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీలో 46 ఏళ్లుగా పనిచేస్తున్న దీపక్ పరేఖ్, శుక్రవారం తన చివరి రోజని ప్రకటించారు. కాగా, డీల్ ప్రకారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పూర్తిగా పబ్లిక్ షేర్ హోల్డర్ల చేతికి వెళ్లిపోతుంది. హెచ్‌డీఎఫ్‌సీ షేర్ హోల్డర్లకు కొత్త బ్యాంక్‌లో 41 % వాటా దక్కుతుంది. ప్రతీ 25 హెచ్‌డీఎఫ్‌సీ షేర్లకు 42 హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు దక్కుతాయి.

# రైల్వే అండర్ బ్రిడ్జ్ కు భూమి పూజ

(మొదటిపేజీ తరువాయి)

నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ , డైరెక్టర్ కోటేశ్వరరావు, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ , ఆర్డీవో వెంకట రెడ్డి, ఎమ్మార్వో విద్యాసాగర్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ డోన్ లో కొత్త పురపాలక పరిపాలన భవనం సకల సదుపాయాల సమ్మిళితం. టీడీపీ హయాంలో మున్సిపల్ భవనాన్ని 3కి.మీ దూరంలో నిర్మించాలనుకున్నారు. టీడీపీ వాళ్ల వెంచర్లు,భూముల విలువ పెరగడం కోసం పన్నిన కుట్ర అది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ ప్రయత్నాన్ని అడ్డుకుని..సీఎం జగన్ నాయకత్వంలోని ప్రజల ప్రభుత్వం రాగానే కట్టి చూపించాం. ప్రజలు ఆఫీసులు, పనులకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ కార్యాలయంలో పని చూసుకుని వెళ్లేలా అందరికీ అందుబాటులో ఏర్పాటు చేసాం. 1912 సంవత్సరంలో రావ్ బహదూర్ శేషారెడ్డి తండ్రి హయాంలో బ్రిటీష్ కాలంలో క్లబ్ ఏర్పాటైంది. వందేళ్ల తర్వాత మళ్లీ అదే స్థలంలో బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేశాం. రూ.60 కోట్లతో డోన్ లోని కంబాలపాడు సర్కిల్ లో రహదారిపై వంతెన ఏర్పాటు. బేతంచెర్ల–డోన్ వరకూ రూ.600 కోట్లపైన వ్యయంతో జాతీయ రహదారి ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. రూ.340 కోట్ల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుతో మరో 3 నెలల్లో డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ తాగు నీరు అందుతుంది. యువతకు విద్య, ఉపాధి అవకాశాల కోసం బీసీ,ఎస్సీ నివాస పాఠశాలలు,ఐటీఐ, పాలిటెక్నిక్, ఐటీఐ హాస్టల్,కియా ఎక్స్ లెన్స్ నాలెడ్జ్ సెంటర్ లను తీసుకువచ్చామని అన్నారు.

# నెల్లూరు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. నెల్లూరు సిటీ నుంచి పొంగూరు నారాయణ పోటీ చేస్తారని తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. గత ఎన్నికల్లోనూ అనిల్ కుమార్ ? నారాయణ పోటీపడ్డారు. ఈ పోటీలో అనిల్ గెలుపొందారు. ఈసారి.. అంటే 2024 ఎన్నికల్లో కూడా ఈ ఇద్దరి మధ్యే హోరాహోరీ పోటీ ఖాయంగా కనిపిస్తోంది. ఈ మధ్యే నెల్లూరు సిటీ నుంచి ఆనం రాంనారాయణ పోటీ చేయాలని అనిల్ కుమార్ సవాల్ విసిరారు. ఈ కామెంట్లపై స్పందించిన ఆనం.. అధిష్టానం ఆదేశిస్తే ఎక్కడినుంచైన పోటీకి రెడీ అంటూ అనిల్ కు కౌంటర్ ఇచ్చారు. మరో వైపు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీలో అసమ్మతి చెలరేగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దీన్ని సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది తెలుగుదేశం పార్టీ. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చేలా కసరత్తు సాగిస్తోంది. నియోజకవర్గాల ఇన్‌ఛార్జీల నియామకాలపై దృష్టి సారించింది. కీలకమైన నెల్లూరు సిటీ నియోజకవర్గానికి తాజాగా ఇన్‌ఛార్జీని నియమించింది. మాజీ మంత్రి పొంగూరు నారాయణకు నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించింది టీడీపీ. ఈ మేరకు పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జిగా నారాయణను నియమిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.. ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన ఈ స్థానం నుంచి ఘన విజయాలను సాధించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి శ్రీధర కృష్ణారెడ్డిని సుమారు 19 వేలకు పైగా ఓట్ల తేడాతో మట్టికరిపించారు. 2019లో పొంగూరు నారాయణపై 1,988 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఏపీకి మరో తీపి కబురు చెప్పిన కేంద్రం– 19 రాష్ట్రాలకు నిధులు 2019 ఎన్నికల్లో ఓడిపోయిన నారాయణకే మరోసారి అవకాశాన్ని ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. ప్రత్యక్ష ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసినప్పటికీ.. అనిల్ కుమార్ యాదవ్‌కు గట్టి పోటీ ఇచ్చిన నేపథ్యంలో టీడీపీ మరోసారి నారాయణనే నమ్ముకుంది. ఈ



నియోజకవర్గంలో వై?ఎస్ఆర్సీపీకి గట్టిపోటీ ఇచ్చే నాయకుడు మరొకరు లేకపోవడం, ఆర్థికంగా బలవంతుడు కావడం వల్ల నారాయణకే అవకాశం ఇచ్చింది. నిజానికి– ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని వైఎస్ఆర్సీపీ రెబెల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి భావిస్తోన్నారు. 1983లో ఇదే స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. మళ్లీ ఎప్పుడూ నెల్లూరు సిటీ సీటు గడప తొక్కలేదు. టీడీపీ ద్వారా ఆ కొరతను తీర్చుకోవాలని భావించినప్పటికీ..సాధ్యపడలేదు. టీడీపీలో చేరుతారా? లేదా? అనేది కూడా ఇప్పుడు అనుమానమేఈ క్రమంలోనే టీడీపీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించడం నెల్లూరు రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మరోవైపు రెండు రోజుల్లో నెల్లూరులోకి ప్రవేశించనుంది లోకేష్ యువగళం యాత్ర. దీంతో రాజకీయ సమరం మరింత వేడెక్కబోతుంది.

### శ్రీధర్ రెడ్డి, నారాయణ కాంబినేషన్..

2024 ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచి నారాయణ పోటీ చేస్తుండగా, రూరల్ నుంచి దాదాపుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఖరారైనట్టే లెక్క. ఈ ఇద్దరి కాంబినేషన్ నెల్లూరులో టీడీపీకి విజయం సాధించి పెడుతుందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న వీరిద్దరూ ఈసారి కలసి పనిచేయబోతున్నారు. గతంలో నారాయణ ఓటమికోసం నెల్లూరు సిటీలో కూడా తన వ్యూహాలు అమలు చేశారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. ఇప్పుడు ఆయన గెలుపుకోసం కృషిచేయబోతున్నారు. అందులోనూ కోటంరెడ్డి వైసీపీని వీడి బయటకొచ్చాక... అనిల్ వర్గం నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అనిల్ పై బదులు తీర్చుకోవాలంటే అక్కడ నారాయణ గెలిచి తీరాలి. అందుకే కోటంరెడ్డి టీమ్ కూడా నారాయణకు ఫుల్ సపోర్ట్ చేయబోతోంది. సిటీలో తనకున్న పలుకుబడి ఉపయోగించి నారాయణ గెలుపుకోసం కోటంరెడ్డి ప్రయత్నాలు చేయబోతున్నారు. నెల్లూరు సిటీలో నారాయణకు మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల సమయంలో నెల్లూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులు జోరుగా సాగుతున్నాయి. వాటి వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎక్కడికక్కడ రోడ్లు పగలగొట్టి పనులు మొదలు పెట్టడంతో.. ప్రజలు అవస్థలు పడ్డారు. ఆ అవస్థలన్నీ ఎన్నికల సమయంలో ఓట్ల రూపంలో నారాయణకు వ్యతిరేకంగా మారాయి. ఈసారి అనిల్ కి అలాంటి అభివృద్ధి పనులే ఆటంకంగా మారే అవకాశముంది. నెల్లూరు నగరంలో మొదలు పెట్టిన ఫ్లైఓవర్, ఇతర అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. దీంతో అనిల్ పై ఆ వ్యతిరేకత కనిపించే అవకాశముందని తెలుస్తోంది.

## బోనాల నిర్వహణపై మంత్రులు అల్లోల, తలసాని సమీక్ష

**హైదరాబాద్, జూలై 1**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగను వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనాల ఏర్పాట్లు, నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. బోనాలు ఉత్సవాల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ? తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సీయం కేసీఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి, గత తొమ్మిదేళ్ళుగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. బోనాల ఉత్సవాలకు ఈ ఏడాది రూ.15 కోట్లు కేటాయించారని, ఆ నిధులను సద్వినియోగం చేసుకుని బోనాలను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ప్రొటోకాల్ ప్రకారం డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, డిప్యూటీ మేయర్, తదితరులు 26 దేవాలయాల్లో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జూలై 9వ తేదీన సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 16న హైదరాబాద్ పాతబస్తీ బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలకు వారం రోజుల ముందే ఆలయాల్లో బోనాల ఏర్పాట్ల కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం చెక్కు అందజేయాలని అధికారులకు సూచించారు. బోనాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీలు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయాల వద్ద క్యూలైన్లు, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉత్సవాల నిర్వహణ, అలంకరణ, పూజ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇచ్చే నిధులను సకాలంలో ఆలయ కమిటీలకు మంజూరు చేయాలన్నారు. అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దాలని, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో పలు ఆలయాల వద్ద ప్రత్యేకంగా స్టేజీలు ఏర్పాటు చేసి ప్రత్యేక కళా బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఆలయాలో పాటు జంట నగరాల్లోని ప్రముఖ ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్ లతో పాటు లేజర్ షో ఏర్పాటు చేయాలని, బోనాలను విశిష్టతను తెలియజెప్పేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఐ అండ్ పీఆర్, పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అర్చకులు మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం..



గుత్తి ( ప్రజా తపన)జులై 1పట్టణంలో కనిష్క్ హెల్త్ కేర్ సెంటర్లో డాక్టర్.ఎస్.కృష్ణ ప్రసాద్, డాక్టర్ బి.కె.జయశ్రీ వైద్యులను ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి కుల్లాయి బాబు,, శాంత హాస్టల్ వార్డు సామేలు, సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ భారత దేశం అంతటా ప్రతి సంవత్సరం, జాతీయ వైద్యుల దినోత్సవం జులై ఒకటవ తేదీన ప్రపంచ వైద్యుల దినోత్సవం గా జరుపుకుంటారు . అలాగే మొట్టమొదట డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (1882 జులై 1,-1962 జులై జయంతి (వర్ధంతి) జులై 1 భరత దేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం గా పాటిస్తారు.డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ 1,1882 న జన్మించాడు.80 సం.. రాల వయసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి గా పని చేశారు.1961 ఫిబ్రవరి 4లో భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం ,భారత రత్న పురష్కారంతో సత్కరించింది.గ్రీటింగ్ కార్డులు, పుష్పగుచ్చం ఏర్పాట్లు రోగులు వైద్యులు గ్రీటింగ్ లతో శనివారం అట్టహాసంగా నిర్వహించారు.. అదేవిధంగా ప్రత్యేక సమావేశం తరచుగా వారి ప్రదదర్శనలకు రోజు,గౌరవం,వైదులు సందర్భంగా ఏర్పాట్లు చేశారు.స్మారక చిహ్నాలతో ,వైద్య సోదర భావం సన్మానించేందుకు ఆసుపత్రు లు,లేదా ఇతర సంస్థలు ఏర్పాటు చేయవచ్చు అని అదనపు కార్య దర్శి జేన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి శ్యాముల్, విశ్రాంత ఆర్.టి.సి.ట్రాఫిక్ ఇంస్పేక్టర్ భీమ లింగప్ప మరియు అంబేత్కర్ భనన కమిటీ కోశాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవుల నో ఎంట్రీ

**కర్నూలు, జూలై 1:**



తూర్పు కనుమల్లో భాగంగా ఉన్న నల్లమల అడవులు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అటవీ విస్తీర్ణంలో కలవి. ఈ అడవులు తెలుగు రాష్ట్రాల్లోని కర్నూలు, గుంటూరు, కడప, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. దట్టమైన నల్లమల అడవిలో ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సహా అనేక ప్రసిద్ధి ఆలయాలున్నాయి. అంతేకాదు దట్టమైన అటవీ ప్రాంతంలో పులుల అభయారణ్యం ఉంది. ఇది దేశంలో ఉన్న పులుల సంరక్షణ కేంద్రంలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ అడవులలో చిరుతపులిని తరచుగా చూడవచ్చు. ఎంతో ఆహ్లాదకరమైన టూరిస్ట్ ప్రదేశం నల్లమల అడవిలోని అందాలను వీక్షించడానికి పర్యాటకులు పోటెత్తుతుంటారు. అయితే నల్లమల అటవీలోకి యాత్రికులను నిలిపివేస్తూ ఢిల్లీకి చెందిన పులుల సంరక్షణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. 30 సెప్టెంబరు 2023 వరకు నల్లమల అటవీ ప్రదేశాలలోని పర్యాటక ప్రదేశాలన్నింటిలోకి ఎంట్రీని నిలిపివేస్తూ జాతీయ పెద్ద పులుల సంరక్షణ సంస్థ (ఔఅం) ఆదేశాలు జారీ చేసింది. పులులు, వన్య ప్రాణుల కలయిక కాలం ( గర్భందాల్చే కాలం) కనుక నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల అభయరణ్యాలో ఉన్న పర్యాటక ప్రదేశాలన్నింటిలో మానవ సంచారాన్ని మూడు నెలల పాటు నిషేధం విధించింది. అంతేకాదు శ్రీశైలం క్షేత్రానికి వెళ్లిన వారు సమీపంలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం, నెక్కంటి జంగిల్ రైడ్ ను నిలిపివేశారు.అధికారులు విధించిన నిబంధనలు అతిక్రమించి ఎవరైనా అడవిలోకి అక్రమంగా ప్రవేశిస్తే ఆంధ్రప్రదేశ్ వన్యప్రాణి సంరక్షణ చట్టం -1972, అటవీచట్టం-1967, జీవ వైవిధ్య చట్టం -2002 ప్రకారం చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఫారెస్ట్ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ హెచ్చరికలు జారీ చేశారు.

# గుత్తి సీఐ కి సన్మానం



గుత్తి పోలీసుస్టేషన్ లో రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి ఎస్ ఇ రామకృష్ణా రెడ్డి కి గుంతకల్ రోడ్ గుంతలను బూడ్చి రోడ్డు ను మరమ్మత్తు చేసినందుకు గాను సన్మానం చేశారు
ఈ సందర్భంగా రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజం కోసం పొలిసులు నడుం బిగించి వర్షాలకు ఏర్పడిన గుంతలకు బూడ్చి మరమ్మత్తు లు చేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.అలానే సామాన్యులకు ఎప్పుడు ఇలా అండగా ఉండాలని అన్నాడు.అలానే పెరుగుతున్న జనాభా ని దృష్టిలో పెట్టుకొని గుత్తి లో రురల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఇదివరకు గుత్తి ఆర్ ఎస్ లో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ని కూడా తిరిగి కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి నాయకులు కాశి రావు,గురుశంకర్,జ్ఞానేశ్వర్ రెడ్డి,కోటేశ్వరరావు, హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రఘురాముడు రంగు మార్చేశారు

**విజయవాడ, జూలై 1:**



వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ కోసం మరోసారి రఘురామ కృష్ణంరాజుకు టికెట్ ఇవ్వాలనుకోవట్లేదు వైసీపీ అగ్రనాయకత్వం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తొలి రోజుల నుంచీ రాజకీయంగా ఇబ్బందులకు గురి చేస్తోన్న రఘురామకు బదులుగా నర్సాపురం లోక్‌సభలో కొత్త నాయకత్వం కోసం అన్వేషిస్తోంది. ఈ ప్రయత్నాలు ఫలించినట్టే కనిపిస్తోంది. . రఘురామ కృష్ణంరాజు కూడా ఈ సామాజిక వర్గానికి చెందిన నాయకుడే. 2019 నాటి ఎన్నికల్లో 32 వేల ఓట్ల తేడాతో ఆయన వైఎస్‌ఆర్సీపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. అనంతరం పార్టీకి దూరంగా ఉంటోన్నారు. సొంత పార్టీపైనే తిరుగుబాటు లేవనెత్తారు. రెబెల్‌గా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో పర్యటిస్తోన్నారు. టెక్సాస్ స్టేట్‌లోని డల్లాస్‌లో నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ కన్వెన్షన్‌కు హాజరు కానున్నారు. 30వ తేదీ నుంచి జులై 2వ తేదీ వరకు టెక్సాస్ కన్వెన్షన్ సెంటర్‌లో తానా సభలు ఏర్పాటు కానున్న విషయం తెలిసిందే. ఇందులో పాల్గొనడానికి ఇప్పటికే అమెరికా వెళ్లారాయన. హ్యూస్టన్, ఫిలడెల్ఫియా, పెన్సిల్వేనియాల్లో తెలుగు అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఏపీకి మరో తీపి కబురు చెప్పిన కేంద్రం- 19 రాష్ట్రాలకు నిధులు తాజాగా ఇర్వింగ్‌లో తెలుగు ప్రముఖులను కలుసుకున్నారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు.. పచ్చకండువాను మెడలో వేసుకుని కనిపించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం పొడవునా ఆయన పచ్చకండువాతోనే కనిపించారు. వైఎస్‌ఆర్సీపీ దూరంగా ఉంటోండటం, అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చేరువ కావడం వంటి పరిణామాల నేపథ్యంలో- ఇక వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

# డ్యామేజ్ కంట్రోల్ పనిలో ముద్రగడ

**కాకినాడ, జూలై 1:**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాపు రాజకీయాలు హీట్ పుట్టిస్తున్నాయి? పవన్ వారాహి యాత్రతో జిల్లాలో కాపు సమీకరణలు పీక్‌కి చేరాయి. పవన్ పరోక్ష, ముద్రగడ డైరెక్ట్ వార్‌తో కాకరేగి రచ్చ రచ్చ అవుతోంది. అదే ఊపులో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని సపోర్ట్ చేస్తూ కొత్త రాజకీయానికి తెర దీశారు ముద్రగడ. పవన్ కళ్యాణ్ ద్వారంపూడి కుటుంబాన్ని విమర్శించడం కరెక్ట్ కాదని, వాళ్లు కాపు ఉద్యమానికి చాలా సాయం చేశారని, దశాబ్దాలుగా నేను చూస్తున్నానంటూ ఓపెన్ అయిపోయి ఓన్ చేసుకుందామనుకున్నారు పద్మనాభం.. అయితే ఆ వ్యాఖ్యలపై సొంత కులంలోనే అసహనం కనిపిస్తోందట. ఆదిలోనే ఖండించకుండా వదిలేస్తే?అసలుకే ఎసరొస్తుందని అలర్ట్ అయ్యారట అధికార పార్టీలోని కాపు నేతలు. రిజర్వేషన్ల కోసం ముద్రగడ పోరాటాన్ని ఎవరూ కాదనలేరని ప్రకటించేశారు వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. అదే సమయంలో ద్వారంపూడి కుటుంబం కాపు ఉద్యమానికి సహాయం చేసిందనే వ్యాఖ్యలను మాత్రం బహిరంగంగానే ఖండించేశారాయన. తాను పార్టీ తరఫున మాట్లాడడం లేదని కులం మీద అభిమానంతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని కొత్త ట్విస్ట్ ఇచ్చారు.ముద్రగడ ప్రస్తుతం ఏ పార్టీలో లేరు. ఆయన వ్యాఖ్యలు , లేఖలు చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ కండువా కప్పుకోవడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఈ లెక్కలన్నీ పరిగణనలోకి తీసుకుంటే ఇప్పుడు ఆయన చేసిన కామెంట్స్ ముందు ముందు పార్టీకి నష్టం చేస్తాయని లెక్కలు వేస్తోంది అధికార పార్టీ. అందుకే డ్యామేజ్ కంట్రోల్ మొదలుపెట్టినట్టు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో మండపేట వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్నారు తోట త్రిమూర్తులు. అందుకే ఒకవైపు పవన్‌ను విమర్శిస్తూనే మరోవైపు కాపులకు దగ్గరయ్యే పనిలో ఉన్నారాయన. ముద్రగడ లేఖలో ప్రస్తావించిన అంశాలతో అధికార పార్టీలో కాపు నేతలంతా అవాక్కయినట్టు చెప్పుకుంటున్నారు. జనసేన అధ్యక్షుడిని ఆయన విధానాల వరకు విమర్శించడం ఓకే గానీ? రెడ్లు కాపు ఉద్యమానికి అండగా ఉన్నారన్న మాటలు కరెక్ట్ కాదని, అవి రాజకీయంగా మరోలా వెళ్తాయని అధినాయకత్వాన్ని కూడా హెచ్చరించారట. రేపు ముద్రగడ పార్టీలో చేరాక ఆ ముద్ర మనపై కూడా పడుతుందని, అందుకే ఆచితూచి స్పందించాలని చెప్పినట్టు తెలిసింది. అంతదాకా రాకూడదంటే ముందే వ్యక్తిగతంగా క్లోజ్ చేసుకుంటేనే మంచిదని పార్టీ భావించినట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న రాజకీయ సమీకరణలతో కాపు ఓట్లు ఏ పార్టీకి గంప గుర్తుగా పడే అవకాశం లేదు. అందరూ పంచుకోవాల్సి ఉన్నందునే.. తోట త్రిమూర్తులు ఎంటరై.. ఒకవైపు ముద్రగడను దగ్గరికి తీసుకుంటూనే.. మరోవైపు ఆయన ప్రస్తావించిన అంశాలకు, కులానికి సంబంధం లేదన్నట్టుగా పిక్చర్ చూపిస్తున్నారట.కాపు ఉద్యమాన్ని కాపు నేతలే నడిపారని, అందరూ తలో రూపాయి వేసి రిజర్వేషన్ల కోసం పోరాడారు తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలతోనో ఆత్మగౌరవం కోసం ఉద్యమం చేయలేదంటూ సొంత సామాజిక వర్గం వారికి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారట త్రిమూర్తులు. వ్యక్తిగతంగా ముద్రగడ చేసిన కార్యక్రమాలకు సపోర్ట్ చేసి ఉండొచ్చు గాని.. దాన్ని కులానికి ఆపాదించడం సరికాదంటూ?.రచ్చకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారట తోట. మొత్తానికి ఉమ్మడి తూర్పు గోదావరిలో కాపు రాజకీయం రంజుగా జరుగుతోంది. ముద్రగడ చేసిన వ్యాఖ్యలతో డ్యామేజ్ అవుతోందని గ్రహించి ఆయింట్మెంట్ రాసే ప్రయత్నం చేస్తున్నారు వైసీపీ నాయకులు. మన హక్కుల కోసం మనం పోరాటం చేస్తున్నాం తప్ప?ఎవరి సాయం అవసరంలేదని ఓపెన్ గానే ప్రకటించేస్తున్నారు.. కులం మీద అభిమానం వేరు, రాజకీయాలు వేరంటూ ఓపెన్ స్టేట్మెంట్స్ ఇచ్చేస్తున్నారు

# ఒక్క గనిలోనే 18 లక్షల టన్నుల బంగారు



**తిరుపతి, జూలై 1:**

కొన్నిరోజులుగా పలు ప్రాంతాల్లో ఖనిజ నిక్షేపాల వెలికితీతకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్‌ఎండీసీ లిమిటెడ్ ఏపీ లో బంగారం తవ్వకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో దాదాపు 500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో పెద్ద ఎత్తున బంగారం నిల్వలు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో పాటు మరికొన్ని సంస్థలు ఎక్కడెక్కడ ఎంతెంత బంగారం నిల్వలు ఉన్నాయో సర్వే చేసి సమాచారాన్ని సేకరించాయి. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలంలో ఉన్న 'చిగురుగుంట-బిసనట్టం' బంగారు గని అందులో ఒకటి. ఈ ఒక్క గనిలోనే 18 లక్షల టన్నుల బంగారు ఖనిజం ఉన్నట్లు అంచనా. ఒక్కో టన్ను ఖనిజం నుంచి దాదాపు 5 గ్రాములకు పైనే బంగారం లభిస్తుందని నిర్ధారించారు. ఇప్పుడు ఈ గనిలో ఎన్‌ఎండిసి తవ్వకాలు మొదలు పెట్టనుంది.చిగురుగుంట-బిసనత్తమ్ బంగారం గనిలో తవ్వకాలు నిర్వహించడానికి ఆసక్తితో ముందుకు వచ్చిన ఎన్‌ఎండీసీ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో ఎల్‌ఓఐ పై సంతకాలు కూడా చేసింది. దీనికి తదుపరి చర్యగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మైనింగ్ లీజు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇతర అనుమతులు తీసుకోవడంతో పాటు పర్యావరణ అనుమతి కూడా సంపాదించాలి. అనుమతుల ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకెళ్లడం కోసం కన్సల్టింగ్ సంస్థను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. అన్ని పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి బంగారం గని తవ్వకాలు ప్రారంభిం చాలనేది ఎన్‌ఎండీసీ ఆలోచనగా తెలుస్తోంది.

# విజయవాడ డివిజన్‌లో 23 రైల్వేస్టేషన్లు మూసివేత

**విజయవాడ, జూలై 1:**

రైల్వేశాఖల్లో మార్పులు చాలా వేగంగాసాగుతున్నాయి. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంతోపాటు నష్టాల నివారణకు ప్రయత్నాలు చేస్తోంది రైల్వేశాఖ. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో రైల్వేస్టేషన్లు మూసివేతకు నిర్ణయం తీసుకుంది. ఎక్స్‌ప్రెస్‌లు ఆగి స్టేషన్‌లు మినగా మిగిలిన వాటిపై ఫోకస్ పెట్టింది రైల్వే శాఖ. ఇప్పు?డు మూసివేస్తున్న రైల్వే స్టేషన్‌లలో రోజుకు 25 మంది కంటే తక్కువ ప్రయాణికులు కూడా రావడం లేదట. అందుకే అక్కడ ఇకపై సేవలు నిలిపివేయనున్నారు. ఇప్పటికే అక్కడి సిబ్బందిని వేర్వేరు ప్రాంతాలకు బదిలీ చేశారు. రెండు మూడు నెలల్లో విజయవాడ డివిజన్ పరిధిలోని 23 రైల్వేస్టేషన్లను మూసివేయనున్నారు. ఈ మూసివేత ప్రభావం ఉమ్మడి కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలపై పడనుంది. ఈ జిల్లాల్లో ఉన్న కొన్ని స్టేషన్‌లలో కనీసం రోజుకు ఒకటి రెండు టికెట్‌లు కూడా అమ్ముడు పోవడం లేదని రైల్వేశాఖ చెబుతోంది. అందుకే మూసివేతకు నిర్ణయం తీసుకున్నారు. అల్లూరు రోడ్డు, బాదంపూడి, బయ్యవరం, చాగల్లు, దెందులూరు, హంసవరం, ముస్తాబాద, నవాబ్‌పాలెం, పెన్నాడ, అగ్రహారం, పెదఅవుటపల్లి, రావికంపాడు, తాడి, శ్రీవెంకటేశ్వరపాలెం, తాలమంచి, తేలుప్రోలు, వట్లూరు, కొలనుకొండ, వీరవల్లి, ఉంగుటూరు, బ్రాహ్మణగూడెం, బలభద్రపురం, తిమ్మాపురం, చింతపర్రు. వీటిలో ఇప్పటికే చాలా స్టేషన్లు మూసివేశారు. ఇప్పుడు మరికొన్నింటిని క్రమంగా క్లోజ్ చేయబోతున్నారు. కరోనా తర్వాత రైల్వేశాఖ భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. కొవిడ్ దెబ్బకు



రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఇందులో రైల్వేశాఖ కూడా ఉంది. దీన్ని అవకాశంగా తీసుకున్న రైల్వే శాఖ కరోనా తర్వాత కూడా రెగ్యులర్ సర్వీస్‌లను నడపడంలో అచితూచి స్పందించింది. చాలా వరకు సర్వీస్‌లను ఇప్పటికీ సస్పెండ్ చేసింది. చాలా పాసింజర్లు నేటికీ పట్టాలెక్కలేదు. ఎక్కే అవకాశం కూడా లేదు. ఇంతలో వందేభారత్ పేరుతో మిగతా సర్వీసుల్లో కూడా పెను మార్పులు తీసుకొస్తోంది రైల్వేశాఖ. ఎక్స్‌ప్రెస్‌లలో చేసిన మార్పులు కారణంగా చాలా మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జనరల్ బోగీలు, స్లీపర్ క్లాస్ బోగీలను భారీగా తగ్గించేసింది రైల్వే శాఖ. దానికి బదులు ఏసీ బోగీలను పెంచింది. దీని వల్ల మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి దూర ప్రయాణాలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా పట్టించుకున్న వారులేరు. ఇప్పుడు కాస్ట్ కటింగ్‌లో భాగంగా 25 మందికంటే తక్కువ టికెట్లు అమ్ముడయ్యే రైల్వేస్టేషన్‌లు మూసివేస్తున్నారు.

## తిప్పర్తి ఎస్సై ధర్మా ఓవర్ యాక్షన్





**నల్గొండ**

నల్గోండ జిల్లా తిప్పర్తి ఎస్సై ధర్మా సతీష్ అనే యువకుడిని అకారణంగా చితకబాదినట్లు బాధితుడు ఆరోపించాడు. మనస్థాపానికి గురై సతీష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. రాత్రి 10గంటల సమయంలో కిరాణా షాప్ దగ్గర బైక్ రోడ్ మీద ఎందుకు ఆపావంటూ ఎస్సై బూతులు తిట్టాడు. తరువాత స్టేషన్ కి పిలిచి మరోమారు కుటుంబ సభ్యులను బూతులు తిడుతూ దాడి చేశాడని బాధితుని ఆరోపణ.

## ఇంద్రకీలాద్రిలో శాకంబరీ దేవి ఉత్సవాలు ప్రారంభం

**విజయవాడ**

ఇంద్రకీలాద్రి పై శ్రీ అమ్మవారి శాకంబరీ దేవి ఉత్సవారు వైభవంగా శనివారం ప్రారంభం అయ్యాయి. శాకంబరీ దేవి ఉత్సవాలు మొదటి రోజు సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలతో దేవస్థానం ప్రాంగణాలు, అమ్మవారు, ఉపాలయములలోని దేవతామూర్తులు,ఉత్సవ మూర్తులను అలంకరించారు.

## పవన్ పై మాజీ మంత్రి ఘాటు విమర్శలు

**విజయవాడ**

పవన్ కళ్యాణ్ పై మాజీ మంత్రి వెలంపల్లి ఘాటుగా విమర్శలు చేసారు. ఉభయ గోదావరి జిల్లాలలో వైసిపి పార్టీ గెలిస్తే పవన్ కళ్యాణ్ పార్టీ మూసేసుకొని వెళ్తావా. నా సవాల్ నీ స్వీకరించే దమ్ము పవన్ కళ్యాణ్ కి ఉందా. ఎమ్మెల్యే కాదు కదా అసెంబ్లీ గేటు కూడా దాటే అర్హత పవన్ కళ్యాణ్ కి లేదు. పవన్ కళ్యాణ్ పగటి కలలు మానుకోవాలి. పవన్ కళ్యాణ్ నువ్వు ఒక చిరంజీవి తమ్ముడుగా ఒక గుర్తింపు తెచ్చుకుని బతుకు ఇదే నా హెచ్చరిక. ప్రజలకు మంచి చేసే జగనన్న పై దుమారం లేపితే సహించేది లేదని అన్నారు.

## బేగంపేట ఖబరస్థాన్ నిర్మాణం ముస్లీం ల 50 సంవత్సరాల కల...

**హైదరాబాద్**

బేగంపేట లోని ఓల్డ్ కస్టమ్ బస్తీలో ముస్లీం గ్రేవ్ యార్డ్ నిర్మాణ పనులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ బేగంపేట ఖబరస్థాన్ నిర్మాణం ముస్లీం ల 50 సంవత్సరాల కల. గ్రేవ్ యార్డ్ లేక మృతదేహాలతో ఆందోళనలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయిని అన్నారు.

## గేదెను ఢీకొట్టి నిలిచిపోయిన ఎల్టీటీ ఎక్స్ ప్రెస్

**మహబూబాబాద్**

విశాఖపట్నం నుంచి ముంబై వెళుతున్న లోకమాన్యల తిలక్ ఎక్స్ ప్రెస్ గేదెను ఢీకొట్టి నిలిచిపోయింది. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ శివారు 431/1 మైలురాయి వద్ద రైలు పట్టాల పై గేదె ను ఢీకొంది. ఎయిర్ బ్లాక్ తో రైలు నిలిచిపోయింది. సిబ్బంది మరమ్మతులు చేసారు. ఘటనలో వెనుక స్టేషన్లలో పలు రైళ్లు నిలిచిపోయాయి.

## కార్పోరేటర్ లేకుండానే పనులు ప్రారంభం

**హైదరాబాద్**

సైదాబాద్ డివిజన్ సాయిరాం నగర్ లో జలమండలి అధికారులు, స్థానిక కార్పొరే టర్ కు ముందస్తు ఎలాంటి సమాచారం లేకుండా డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణ పనులు చేపట్టం వివాదాస్పదంగా మారింది., సాయిరాం నగర్ లో పంచాయతీరాజ్ శాఖ సీడీపీ నిధులతో మూడు రోజులుగా డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణ పనులు కాంట్రాక్టర్ చేపట్టారు. పనులు జరుగుతున్న విషయాన్ని తెలుసు కున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి, బీజేపీ నేతలతో కలిసి అక్కడికి వెళ్లారు. జలమండలి డీజీఎం షీలారాణి, మేనేజర్ శ్రవణ్ కు ఫోన్ చేసి పిలిపిం చారు. జరుగుతున్న పనులపై జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చెబితే కాంట్రాక్టర్ పనులు చేస్తున్నాడని. తమకేమీ సమాచారం లేదని చెప్పడంతో కార్పొరేటర్, నేతలు ఆశ్చర్యపోయారు. ప్రొటోకాల్ ప్రకారం డివిజన్లో అభివృద్ధి పనులపై తమకెందుకు తెలియజేయలేదని అడగగా, మరోసారి సమస్య రాదని డీజీఎం సర్దిచెప్పడంతో కార్పొరేటర్ శాంతించారు.

# ఏపీలో నడుస్తున్న ఛాలెంజ్‌లు

**విజయవాడ, జులై 1:**

ఎన్నికలు రాగానే మళ్లీ కొత్త మేనిఫెస్టో.. కొత్త కొత్త హామీలు. కానీ ఈ సారి సీన్ పూర్తిగా మారిపోయింది. హామీల చుట్టూ మాటల మంటలు చెలరేగుతున్నాయి. నాలుగేళ్ల పాలనపై.. సవాళ్లు, ప్రతి సవాళ్లతో పీక్ స్టేజిలోకి వెళ్లింది రాజకీయం. ఇంతకీ ప్రతిపక్షాల ఆరోప ణల్లో నిజమెంత? ప్రభుత్వం మాటల్లో వాస్తవమెంత?ఎన్నికలకు ఏడాది వచ్చేసింది. పార్టీలన్నీ ఎవరి వ్యూహాలతో వాళ్లు స్పీడప్ పెంచారు. ఈ క్రమంలో లేటెస్ట్ వ్యూహంతో వచ్చింది టీడీపీ. మేనిఫెస్టోలో అంశాలన్నీ దాదాపుగా అమలు చేశాం. ఇచ్చిన హామీలను 97శాతం అమలు చేస్తున్నాం అంటూ వైసీపీ చెప్తోంది. దానికి కౌంటర్‌గా అదే మేనిఫెస్టోను టార్గెట్ చేసింది టీడీపీ. వైసీపీ చెప్తుంది పూర్తిగా అవాస్తం అంటూ.. వాస్తవపత్రం పేరుతో టీడీపీ ఒక బుక్ రిలీజ్ చేసింది. వైసీపీ ఇచ్చిన ప్రతిహామీని ప్రస్తావిస్తూ.. అందులో ఏ హామీ ఎంత వరకు అమలయ్యాయో చూడండి అంటూ ఆ బుక్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కాకరేపుతున్నాయి. వైసీపీ పూర్తిగా అబద్ధం చెప్తోందనీ.. జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీల్లో కేవలం 10శాతమే నెరవేర్చిందన్నారు అచ్చెన్నా యుడు. దీనిపై చర్చించేందుకు వైసీపీ నేతలు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. అచ్చెన్నాయుడి అలా సవాల్ చేశారో లేదో.. ఛాలెంజ్‌కి రెడీ అంటూ వైసీపీ నుంచి ప్రతిసవాల్ వచ్చింది. ఎక్కడైనా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం.. డేట్, టైమ్.. ఫిక్స్ చేయండంటూ సవాల్ చేశారు. కుప్పంలో అయినా సరే టెక్కలిలో అయినా సరే?. ఎక్కడైనా చర్చకు సిద్ధమంటున్నారు మంత్రి జోగి రమేష్. బైబిల్, ఖురాన్, భగవద్గీత అని ప్రచారం చేసుకుంటున్నారే తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదంటూ ఆరోపిస్తోంది జనసేన. నాలుగేళ్లుగా ప్రజలకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మారినప్పుడే మేనిఫెస్టో అమలైనట్టు లెక్క. అది జరగనప్పుడు మేనిఫెస్టో అనేది డొల్ల కాగితమే అంటోంది సీపీఎం. ఇదీ ఏపీలో జరుగు తున్న సవాళు, ప్రతిసవాళ్ల పర్వం. మేనిఫెస్టో చుట్టూ ఇప్పుడు మాటల యుద్ధం మొదలైంది. మరి సవాల్‌కు కట్టుబడి ఉండేది ఎవరు? చర్చకు వచ్చేది ఎవరు?

# 18 మంది ఎమ్మెల్యేలకు క్లాస్...

**విజయవాడ, జులై 1:**

వై నాట్ 175 అంటున్న వైసీపీ అధినేత జగన్?అందుకు తగ్గట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో ఈమధ్య సమావేశమైన జగన్ పర్‌ఫామెన్స్ సరిగా లేనివారు ఇంటికేనని మొహమాటం లేకుండా చెప్పేశారు. 18 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని అందరిముందే చెప్పారు. వారితో పర్సనల్‌గా మాట్లాడతానని కూడా చెప్పారు సీఎం జగన్మోహన్‌రెడ్డి. అన్నట్లుగానే ఒక్కొక్కరిని పిలిపించి మాట్లాడుతున్నారు. ఇప్పటికే అనిల్ కుమార్ యాదవ్, తెల్లం బాలరాజు, జ్యోతుల చంటిబాబు, కిలారి రోశయ్య, సామినేని ఉదయభానులతో జగన్ వన్ టూ వన్ మాట్లాడారు. 18మంది జాబితాలో ఒకరిద్దరు మంత్రులు, మాజీలు కూడా ఉండటంతో వారిని కూడా పిలిచి మాట్లాడనున్నారు వైసీపీ బాస్.ఎమ్మెల్యేలు ఎక్కడెక్కడ వీక్‌గా ఉన్నారు.. ఎందుకు అనుకున్నస్థాయిలో ప్రజల మద్దతు పొందలేకపోతున్నారన్నదానిపై ప్రధానంగా ఆరాతీస్తున్నారట వైసీపీ అధినేత. అయితే ఎంత కౌన్సెలింగ్ చేసినా అందులో ఒకరిద్దరికి మినహా మిగిలిన వారికి సీట్లు ఇవ్వడం కష్టమన్న నిర్ణయానికి వచ్చారట జగన్. అంతే కాదు వీరి స్థానంలో ప్రత్యామ్నాయ అభ్యర్థులను కూడా సిద్ధం చేసే పనిలో ఉందట వైసీపీ అధినాయకత్వం. అయితే ముందుగానే సీటు లేదు అని చెప్తే పరిస్థితి ఎలా ఉంటుందని కూడా అంచనా వేస్తున్నారట అధినేత. మరోవైపు ఆలస్యం చేయడం కంటే కనీసం ఆర్నెల్ల ముందు కొత్త అభ్యర్థులను ప్రకటించడం వల్ల వారికి నియోజకవర్గంలో తిరగడానికి తగిన సమయం ఉంటుందనే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు చెబుతున్నారు.పర్‌ఫామెన్స్ బాలేదనుకున్న ఎమ్మెల్యేలకు మొదట కొంత సమయం ఇద్దామనుకున్నారట వైసీపీ అధినేత. అక్టోబర్ వరకూ అవకాశం ఇవ్వాలని అనుకున్నా ఇంకా ముందుగానే ఆయా అభ్యర్థులకు సీటు విషయంలో క్లారిటీ ఇస్తేనే మంచిదన్న అభిప్రాయానికి వచ్చారట. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 18మంది కాదు.. దాదాపు25 మంది స్థానాలు మార్చాలన్న ఆలోచనతో సీఎం ఉన్నారన్న ప్రచారం సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో గుబులు పుట్టిస్తోంది. కొంతమంది నియోజకవర్గాలు మార్చటంతో పాటు.. మరికొందరిని ఎంపీలుగా నిలబెట్టే ఆలోచనలో కూడా వైసీపీ అధినేత ఉన్నారట. మొత్తంగా సీట్లు, అభ్యర్థుల విషయంలో ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనుకున్న టార్గెట్ కొట్టాలనుకుంటున్నారట వైసీపీ అధినేత. ఆయన టార్గెట్టేమోగానీ పరీక్షలకు ప్రిపేరవుతున్న పిల్లల్లాగే ఉందట కొందరు ఎమ్మెల్యేల పరిస్థితి

# హైదరాబాద్ లో మరో భారీ ఐటీ కుంభకోణం

**హైదరాబాద్, జులై 1:**

ఆదాయపు పన్ను శాఖ రూ.40 కోట్ల పన్ను రీఫండ్ కుంభకోణాన్ని బట్టబయలు చేసింది. ఈ విషయమై హైదరాబాద్, విజయవాడలోని ఐటీ అధికారులు సోదలు నిర్వహిస్తున్నారు. ఆదాయపన్ను రీఫండ్ విషయమై ఎనిమిది మంది టాక్స్ కన్సల్టెంట్‌లు, రైల్వే, పోలీసు శాఖకు చెందిన చాలా మంది ఉద్యోగులు... హైదరాబాద్, విజయవాడలోని అనేక టెక్నాలజీ కంపెనీలు ఈ కుంభకోణంలో పాలు పంచుకుని గుర్తించారు. బుధవారం రోజు నిజాంపేట్, ఎల్బీనగర్, వనస్థలి పురంలోని పలు ప్రాంతాల్లో ఐటీ దర్యాప్తు విభాగం అధికారులు సర్వే నిర్వహించారు. ప్రమేయం ఉన్న ప్రభుత్వ అధికారులు, సాంకేతిక నిపుణులపై కేసులు పెట్టేందుకు ఐటీ అధికారులు రంగం సిద్ధం చేశారు. నోటీసులు జారీ చేసి మరీ విచారించనున్నారు. ఉద్యోగులు అర్హులు కానప్పటికీ.. కన్సల్టెంట్లు బోగస్ డాక్యుమెంట్లను రూపొందించి సెక్షన్ 80సీసీ, సెక్షన్ 80డీడీ ప్రకారం సరైన డాక్యుమెంటేషన్ లేకుండా రిటర్న్ లు దాఖలు చేశారని ఆదాయపన్ను శాఖ అధికారులు వివరించారు. ఇలా చేయడం వల్ల ఒక్కో కన్సల్టెంట్ దాదాపు 500 నుంచి 1000 వరకు ఐటీ దాఖలు చేశారని చెప్పుకొచ్చారు. కన్సల్టెంట్లు నేరుగా లేదా వారి ఏజెంట్ల ద్వారా రీఫండ్ మొత్తంపై 10% కమిషన్ కోసం తమ రిటర్న్‌లను దాఖలు చేయడానికి ఉద్యోగులను సంప్రదించారని సీనియర్ ఐటీ అధికారి తెలిపారు. కొందరు ఉద్యోగులకు ఇది మోసపూరిత పథకం అనే విషయం కూడా తెలియదని పేర్కొన్నారు. అలాగే కమిషన్ కోసం వారి ఖాతాల్లో వాపసులను స్వీకరించడానికి కూడా ఇష్టపూర్వకంగా వారు ఆధారాలను అందించారని వెల్లడించారు. 2017లో 200 మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులలో నకిలీ వైకల్యం, దీర్ఘకాలిక అనారోగ్యాల ద్వారా తప్పుడు రీఫండ్‌లను క్లెయిమ్ చేశారని ఐటీ డిపార్ట్‌మెంట్ గుర్తించింది. హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ విచారణ జరిపి కన్సల్టెంట్లు, ఉద్యోగులపై చార్జిషీట్ దాఖలు చేసింది. దాఖలు చేసిన అభియోగాలలో ఇద్దరు పన్ను కన్సల్టెంట్లపై ఐపీసీ సెక్షన్లు 420 (మోసం), ఐపీసీ 406 (నేరపూరిత విశ్వాస ఉల్లంఘన) ఉన్నాయి

# కారులోనే కామ్రేడ్లు

**హైదరాబాద్, జులై 1:**

మునుగోడు ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చిన సీపీఐ, సీపీఎం?ఆ తర్వాత గులాబీ పార్టీతో పొత్తు మాట కోసం తెగ వెయిట్ చేశారు. అయితే ఎత్తిపొడుపు మాటలే తప్ప పొత్తుపొడుపు మాటలు వినిపించలేదు. పొత్తుల్లో భాగంగా బీఆర్ఎస్ తమకు సీట్లు కేటాయిస్తుందనే సీటు న్యూస్ కోసం కళ్లు కాయలు కాచేలా వేచి చూశారు కామ్రేడ్లు.అయితే ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ మగ్దూం భవన్‌లో వామపక్షాల నేతలు భేటీ అయ్యారు. ఎన్నికలు, పొత్తులు, సీట్ల కేటాయింపులపై ప్రధానంగా చర్చించారు. పది రోజుల వ్యవధిలో వామపక్షాల నేతలు రెండోసారి భేటీ అయ్యారు. ఎన్నికల్లో సింగిల్‌గా వెళ్లాలా.. అధికార పార్టీతో వెళ్లాలా అన్న దానిపై సమాలోచనలు చేశారు. సమావేశం తర్వాత బీఆర్ఎస్‌తోనే కలిసి ప్రయాణం చేయాలని వామపక్షాలు నిర్ణయించాయి. కేసీఆర్‌తో మైత్రి కొనసాగుతుందని స్పష్టం చేశారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తులు ఉండవంటూ క్లారిటీ ఇచ్చారు. దీంతోపాటు వామపక్ష పార్టీలు రెండు కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నాయి. బీజేపిని ఓడించగలిగేది బీఆర్ఎస్సే అంటున్నాయి వామపక్షాలు.సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్‌తో పొత్తులు, సీట్ల లెక్కలు తేలతాయంటున్నారు తమ్మినేని. బీఆర్ఎస్‌తో కలిసి ముందుకు సాగాలని కామ్రేడ్లు నిర్ణయించడంతో తెలంగాణలో పొలిటికల్ ఈక్వేషన్లు మారే సూచనలు కనిపిస్తున్నాయి.ఇక మరో వైపు వామపక్షాలు, ఇంకోవైపు ఎంఐఎం పార్టీలో బీఆర్ఎస్ పార్టీకి దూరం జరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ఓటమి పాలవుతుందన్న అంఛనాలో వున్న కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. చెరి 5 అసెంబ్లీ సీట్లు ఇస్తే చాలన్న సంకేతాలను సీపీఐ, సీపీఎం పార్టీల నేతలు టీపీసీసీ అధినాయకత్వానికి పంపినట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో ఏర్పాటవుతున్న కొత్త అలయెన్సులో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్న కమ్యూనిస్టులు రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీతో కల్వడం మంచిది కాదన్న అభిప్రాయంలో కమ్యూనిస్టు పార్టీల నేతలున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత తొమ్మిదేళ్ళుగా కేసీఆర్‌తో అవగాహనతో పని చేస్తున్న ఎంఐఎం పార్టీ కూడా బలం పెంచుకునేందుకు అధికార పార్టీని టార్గెట్ చేస్తోంది. తెలంగాణవ్యాప్తంగా 40 సీట్లలో పోటీకి దిగాలని అసదుద్దీన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముస్లింల జనాభా ఎక్కువగా వున్న నియోజకవర్గాలను ఎంచుకుని పోటీకి దిగాలని, ప్రస్తుతమున్న ఏడు సీట్లను కనీసం 15కు పెంచుకుని, తెలంగాణలో కింగ్ మేకర్ కావాలన్న వ్యూహంలో ఓవైసీ సోదరులున్నట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద తెలంగాణ రాజకీయం రోజురోజుకూ పసందుగా మారుతోంది.

## జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య రాజీనామా

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య బీఆర్ఎస్ కు రాజీనామా చేసారు. ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక జడ్పిటిసి, 56 మంది సర్పంచులు, 26 మంది ఎంపీటీసీలు, ఒక మున్సిపల్ కౌన్సిలర్ రాజీనామా చేసారు. ఆదివారం ఖమ్మం లో నరుగబోయే తెలంగాణ జన గర్జన సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## విద్యార్థి అనుమానాస్పద మృతి

**కడప**

కడపజిల్లా ఖాజీపేట మండలం కొత్తనెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో విద్యార్థి సోహైల్ (11) మృతి చెందాడు. ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహైల్ (11) అనుమానాస్పద మృతి చెందడం కలకలం రేపింది. మృతి చెందిన విద్యార్థి పులివెందులకు చెందిన వాడు. పాఠశాల హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నాడు. శనివారం తెల్లవారుజామున కడుపునొప్పి అంటూ హాస్టల్ సిబ్బందికి చెప్పినట్లు సమాచారం. సోహైల్ తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం సమాచారం అందించారు. తల్లిందండ్రులు సోహైల్ ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సోహైల్ మృతి చెందాడు .సోహైల్ మృతి పై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఖబర్దార్ పొంగులేటి అంటూ పోస్టర్లు

**ఖమ్మం**

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఖబర్దార్ అంటూ పోస్టర్లు కనిపించడం కలకలంరేపాయి. మాజీ డిసిసిబి ఛైర్మెన్ మువ్వ విజయ కుమార్ కు హెచ్చరికల తో పోస్టర్లు వెలిసాయి. మువ్వ విజయ బాబు ను టార్గెట్ చేస్తూ హెచ్చరికలతో చీకటి కార్తిక్ కు పట్టిన గతి పడుతుందని పేర్కొన్నారు. మంత్రి అజయ్ కుమార్ కాళ్ళు పట్టుకుని క్షమించమని మీరు అడుగక పోతే శవాలు కూడా మిగలవని పోస్టర్లలో పేర్కోన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రీ ఫండ్ స్కామ్

**హైదరాబాద్, జులై 1,**

ఏపీ, తెలంగాణలో 16 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటీ సోదాలు నిర్వహించడం కలకలం రేపింది. ఆదాయపు పన్ను శాఖలో రూ.500 కోట్లకు పై మొత్తంలో రీఫండ్ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు.. ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఐటీశాఖ నుంచి పలువురు రీఫండ్ పొందినట్లుగా వెలుగులోకి తెచ్చారు ఐటీ అధికారులు. ఈ స్కామ్‌లో చార్టెడ్ అకౌంటెంట్లు కీలకంగా వ్యవహరించారని ఐటీ శాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు భారీగా లబ్ధి పొందినట్లు అనుమానిస్తున్నారు.ఇంకా వందల మందిని ఐటీ ఆఫీస్‌కి పిలిచి మరీ విచారించారు అధికారులు. హైదరాబాద్‌లో 8 ప్రాంతాలతోపాటు.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, అమలాపురం, తిరుపతి, గుంటూరు ప్రాంతాల్లో సోదాలు చేశారు. ట్యాక్స్ రీఫండ్ పేరుతో కోట్లలో స్వాహా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. ఆదాయపు పన్ను శాఖలో భారీగా నిధులు స్వాహా చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఐటీ అధికారులు. సోదాలు పూర్తయితే ఎక్కడెక్కడ.. ఎవరెవరు.. ఎంతెంత మేర కుంభకోణం చేశారో తెలియనుంది.

## ఈటెలకు వై ప్లస్ కేటగిరి

**హైదరాబాద్, జులై 1:**

బీజేపీ ఎమ్మెల్యే ఈటలకు భద్రత పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎక్స్ కేటగిరీగా ఉన్న ఈటల భద్రతను వై ప్లస్ కేటిరీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల నుండి తన భర్తకు ప్రాణహాని ఉందంటూ భార్య జమున ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్‌కు చెందిన ఒక ఎమ్మెల్సీ తన భర్తను చంపడానికి రూ. 20 కోట్ల సుఫారీ ఇచ్చారని ఆరోపించారు. తన భర్తకు ప్రాణ హాని ఉందని మీడియా ముఖంగా బహిరంగంగా ఆరోపించింది. ఈటల భార్య జమున ఆరోపణల అనంతరం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈటలకు ప్రాణహానీ ఉందంటే తాను నమ్మనని అయినా తెలంగాణలో సుఫారి ఇచ్చి హత్యలు చేయించే సంస్కృతి లేదని చెబుతూనే.. అయినా ఈటలకు అటువంటి ఇబ్బంది ఉందంటే తప్పకుండా ఆయనను రక్షించుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈటల భద్రత విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కేటీఆర్ ఆదేశించినట్టు తెలిసింది. అనంతరం పోలీస్ ఉన్నతాధికారి ఒకరు రెండు రోజుల క్రితం ఈటల నివాసంకు వెళ్లి పరిస్థితులను పరిశీలించి వచ్చారు. అనంతరం ప్రభుత్వానికి నివేదకను సమర్పించారు.ఈటెల భద్రతను పోలీసులు సమీక్షించి నివేదికను సమర్పించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈటలకు భద్రత పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈటలకు పెంచిన భద్రత నేపథ్యంలో 11 మంది భద్రతా సిబ్బంది ఆయన వెంట ఉంటారు. ఈ ఉత్తర్వులు శనివారం నుండే అమల్లోకి రానున్నట్లు పోలీస్ శాఖ ఉత్తర్వులో స్పష్టం చేసింది. తన భర్తను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ప్రాణానికి హాని ఉందంటూ ఈటల రాజేందర్ భార్య జమున ఆరోపించడంతో భద్రత అంశాన్ని పరిశీలించి భద్రత పెంచుతూ పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈటల రాజేందర్‌కు వై ప్లస్ కేటగిరీతో 11 మంది భద్రతా సిబ్బంది ఉండనున్నారు.

# సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ వర్సెస్ కేంద్రం

**ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఆగని యుద్ధం**

**న్యూఢిల్లీ, జూలై 1,**



ఆప్, కేంద్రం మధ్య విభేదాలు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. ఢిల్లీ పరిపాలనా వ్యవహారాల్లో కేంద్రం జోక్యం పెరుగుతోందని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది ఆప్. ఆ పార్టీకి అనుకూలంగానే ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అధికారుల తొలగింపు, బదిలీల విషయాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకోకూడదని తేల్చి చెప్పింది. అయినా కూడా కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసింది. అధికార బదిలీపై అధికారం తమకే ఉండేలా ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై ఆప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు చెప్పినా కేంద్రం పట్టించుకోడం లేదని మండి పడింది. కొద్ది రోజులుగా దీనిపై రెండు పార్టీల నేతల మధ్య వాగ్వాదం నడుస్తోంది. అయితే...ఆప్ మళ్లీ న్యాయపోరాటానికి దిగింది. కేంద్రం తీసుకొచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ఆ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తోంది. ఆ ఆర్డినెన్స్‌ని వెంటనే నిషేధించాలని సుప్రీంకోర్టుని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం...కేంద్ర ప్రభుత్వం నేషనల్ కాపిటల్ పబ్లిక్ సర్వీస్ ఆథారిటీని ఏర్పాటు చేయనుంది. గ్రూప్-ం అధికారుల బదిలీకి ఇది వీలు కల్పిస్తుంది. అంతే కాదు. ఎవరైనా తప్పు చేస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోడానికీ అవకాశముంటుంది. దీనిపైనే కేజ్రీవాల్ సర్కార్ పోరాటం చేస్తోంది. తమకు అనుకూలంగా ఉన్న వారికే పదవులు అప్పగించేలా కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై ఇటీవలే సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వ అధికారాలకు లోబడి పని చేయాలని తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న గత తీర్పుని ధర్మాసనం తోసి పుచ్చింది. ఎన్నికైన ప్రభుత్వానికే అధికారాలు ఉండాలని వెల్లడించింది. శాసన, కార్యనిర్వాహక అధికారాలు ప్రభుత్వానికే ఉంటాయని స్పష్టం చేసింది. అయితే..పబ్లిక్ ఆర్డర్, పోలీస్, ల్యాండ్ వ్యవహారాల్లో మాత్రం ప్రభుత్వ అధికారాలకు కట్టుబడి ఉండాలన్న నిబంధన వర్తించదని తెలిపింది. మిగతా అన్ని వ్యవహారాల్లోనూ ఢిల్లీ ప్రభుత్వం చెప్పినట్టే నడుచుకోవాలని లెఫ్టినెంట్ గవర్నర్‌కు తేల్చి చెప్పింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. అయితే...2019లో కింది కోర్టు కీలక తీర్పునిచ్చింది. ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని వ్యవహారాలపై అధికారాలు ఉండవని తేల్చి చెప్పింది. ఈ కోర్టు తీర్పుని సుప్రీంకోర్టు తోసి పుచ్చింది. ఆర్టికల్ 239ఏఏ ప్రకారం ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని అధికారాలు ఉంటాయని తెలిపింది. అయితే...ఈ ఆర్టికల్ పోలీస్, లా అండ్ ఆర్డర్ విషయంలో మాత్రం వర్తించదని వివరించింది. ఔఋఆకి సంబంధించి అధికారాలను ఎన్నికైన ప్రభుత్వానికే బదిలీ చేయాలని తెలిపింది. తీర్పుని రివ్యూ చేయాలంటూ కేంద్రం..సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. నేషనల్ కాపిటల్ పబ్లిక్ సర్వీస్ ఆథారిటీ ఏర్పాటు చేయనుంది. అయితే...ఢిల్లీలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, నియామకాలపై ఈ అథారిటీకి అధికారం ఉంటుంది. గ్రూప్ ఏ ఆఫీసర్లను బదిలీ చేసేందుకు వీలవుతుంది. అయితే..సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం...అధికారుల బదిలీ ప్రభుత్వం అధ16?నంలోనే ఉంటుంది. అందుకే..దీనిపై రివ్యూ కోరింది కేంద్ర ప్రభుత్వం.

# గులాబీ నేతల...ఛలో అమెరికా

**హైదరాబాద్, జూలై 1:**

అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జూలై మొదటి వారంలో తానా సభలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి రావాల్సిందిగా ఇప్పటికే పలువురు నేతలకు ఆహ్వానం అందింది. దీన్ని క్యాష్ చేసుకోవాలని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడికి వెళ్లి ఎంజాయ్ చేయడంతోపాటు పనిలో పనిగా ఫండ్స్ సమీకరించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. అమెరికాలో స్థిరపడిన తమ స్నేహితులను అప్రోచ్ అవుతున్నారు. నిధులు ఇచ్చేలా హామీ తీసుకోవాలని చూస్తున్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు జూలై ఫస్ట్ వీక్‌లో అమెరికాలో నిర్వహించే తానా సభలకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. వారం రోజుల పాటు యూఎస్‌లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకోసం సీఎం కేసీఆర్ నుంచి పర్మిషన్ తీసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు నిర్వహిస్తున్న తానా సభలకు మెజార్టీ ఎమ్మెల్యేలు ఎంజాయ్ చేయడంతో పాటు తమ స్నేహితుల నుంచి ఎన్నికల ఫండింగ్ సేకరించే పనిలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అగస్టు తర్వాత ఎప్పుడైనా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే చాన్స్ ఉంది. దీంతో ఎన్నికల ప్రచారం మొదలు, రిజల్ట్ వచ్చే వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గం నుంచి బయటికి వెళ్లడం సాధ్యం కాదు. అందుకని జూలై 3 నుంచి 7 వరకు యూఎస్‌లోని ఫిలడెల్ఫియాలో నిర్వహించే తానా సభలకు వెళ్లి, ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. వారితో పాటు సెగ్మెంట్‌లో తమకు కీలకమైన ఇద్దరు, ముగ్గురు లీడర్లను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో బీఆర్ఎస్‌లో అమెరికా వీసాల హడావుడి నెలకొంది. యూఎస్ టూర్‌ను కొందరు ఎమ్మెల్యేలు ఎంజాయ్‌తో పాటు ఎలక్షన్ ఫండ్ రైజింగ్ కోసం ప్లాన్ చేసుకుంటున్నారు. ఎన్నికల ఖర్చు పార్టీ ఎలాగూ ఇస్తుంది. అయితే అప్పటి వరకు సెగ్మెంట్‌లో పర్యటించేందుకు ఫండ్ అవసరమని ఎమ్మెల్యేలు అభిప్రాయ పడుతున్నారు. అక్కడున్న ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి బస ఏర్పాట్లతో పాటు ఎన్నికల ఫండింగ్‌కు సాయం చేయాలని కోరుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

# తలకోన జలపాతంలో విద్యార్థి మృతి

**బండరాళ్ల మధ్య తల ఇరుక్కుని మృతి**

**తిరుపతి**

జలపాతం వద్ద ఈత కొడుతూ ప్రమాదవశాత్తు బండరాళ్ల మధ్య ఇరుక్కుపోయిన సుమన్ కథ విషాదాంతమైంది. స్నేహితుడితో కలిసి సరదాగా విహారయాత్రకు వెళ్లి సుమంత్ అశువులు బాశాడు. శనివారం ఉదయం ఎర్రవారిపాలేం పోలీసులు సుమన్ మృతదేహాన్ని వెలికితీశారు. తిరుపతి జిల్లాలో శుక్రవారం (జూన్ 30) సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చెన్నైలోని ఎమ్మెస్సీ చదువుతోన్న సుమంత్ తిరుపతికి చెందిన సహ విద్యార్థితో కలిసి తలకోనకు వచ్చి ప్రమాదానికి గురయ్యాడు. జలపాతం పై నుంచి దూకుతూ వీడియో తీయమని స్నేహితుడిని కోరాడు. ఈ క్రమంలో పై నుంచి తలకిందులుగా నీళ్లలోకి దూకిన సుమంత్ కనిపించకపోకవడంతో స్నేహితుడు ఆందోళన చెందాడు. సుమంత్ తలభాగం బండరాళ్లతో చిక్కుకుపోయిన విషయం తెలుసుకున్న స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎర్రవారిపాలెం పోలీసులు శుక్రవారం రాత్రి వరకు సుమంత్‌ను బయటికి తీయడానికి ప్రయత్నిం చినా ఫలితం లేకపోయింది. చీకటిప డటంతో శనివారం ఉదయం వెలికితీస్తామన్నారు. ఈ రోజు ఉదయం పోలీసులు సుమంత్ మృతదేహాన్ని వెలికితీశారు. కాగా తలకోనలో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. ఈ ఏడాది ఇప్పటి వరకూ ముగ్గురు యువకులు జలపాతంలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు.

# ఈ సారైనా ప్రోటోకాల్ పాటిస్తారా

**హైదరాబాద్, జూలై 1:**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఎప్పుడు ఖరారైనా అందరికీ ముందుగా వచ్చే సందేహం ఒక్కటే. ప్రోటోకాల్ ప్రకారం కేసీఆర్ ఆహ్వానం పలుకుతారా లేదా అనే. అయితే గత కొంత కాలంగా కేసీఆర్.. ప్రధాని మోదీకి ఆహ్వానం పలకడం లేదు. ఢిల్లీలో సమావేశం అయ్యేందుకు కూడా ప్రయత్నించడం లేదు. అయితే అప్పట్లో కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటించి ఉన్నారు. ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. కానీ ఇప్పుడు అలాంటి యుద్ధ వాతావరణం లేదు. కేసీఆరే వెనక్కి తగ్గి తేలిక పాటి వాతావరణాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య ఏర్పాటు చేసుకున్నారని చెబుతున్నారు. మరి ఇప్పుడు కేసీఆర్ స్వాగతం చెబుతారా ?ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. జూలై 8న ఆయన తెలంగాణలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ వరంగల్ కు రానున్నారు. రైల్వేశాఖ ఆధ్వర్యంలో కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వేగన్ ఓవర్ హాలింగ్ సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన చేస్తారు. 200 ఎకరాల్లో రూ. 10 వేల కోట్లతో టెక్స్ టైల్ పార్కును కేంద్ర ప్రభుత్వం నిర్మించబోతోంది. ఆ తర్వాత హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసే బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ పాల్గొనేవన్నీ అధికారిక పర్యటనలే. బహిరంగసభ అధికారికమా.. పార్టీ పరమైన కార్యక్రమమా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రధాని మోదీ అధికారిక కార్యక్రమాల కోసం ఏ రాష్ట్రానికి వెళ్లిన అక్కడి సీఎంలు పాల్గొంటారు. బీజేపీ విధానాలపై ఎంత తీవ్రంగా వ్యతిరేకించినా.. మోదీ పై విమర్శలు చేసినా సరే .. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ , తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ సీఎం విజయన్ వంటి వారు ప్రధాని వస్తే ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం పలుకుతారు. కానీ సీఎం కేసీఆర్ మాత్రం ఇష్టపడలేదు. గతంలో చినజీయర్ ఆశ్రమంలో సమతా విగ్రహాన్ని ప్రారంభించడానికి వచ్చినప్పుడు కానీ.. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయడానికి వచ్చినప్పుడు కానీ ఆయన స్వాగతం చెప్పలేదు. సీనియర్ మంత్రి తలసానికి ఆ బాధ్యతలిచ్చారు. ఈ అంశంపై రాజకీయ దుమారం కూడా రేగింది. సీఎంను ఆహ్వానించలేదని ఓ సారి బీఆర్ఎస్ మంత్రులు విమర్శించారు..కానీ ఆహ్వానం పంపామని కేంద్ర మంత్రులు ఖండించారు. తర్వాత ఆ వివాదం సద్దుమణిగింది కానీ..ప్రధాని మోదీ పర్యటన ఎప్పుడు ఉన్నా .. తెరపైకి వస్తూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. బీజేపీపై కేసీఆర్ యుద్ధం దాదాపుగా ఆపేశారు. విమర్శలు కూడా చేయడం లేదు. తప్పని సరి సందర్భం వస్తే .. కాంగ్రెస్, బీజేపీ రెండింటిని విమర్శిస్తున్నారు. బయటకు చెప్పకపోయినా రెండు పార్టీల మధ్య యుద్ధ వాతావరణం మాత్రం లేదని.. తేలిక పడిందని అందరికీ స్పష్టత వచ్చింది. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలువురు కేంద్ర మంత్రుల్ని కూడా కలిసి వచ్చారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు వస్తే ఆయనకు కేసీఆర్ స్వాగతం చెప్పే అవకాశం ఉందన్నది ఎక్కువ మంది అంచనా వేస్తున్న విషయం. అయితే ఇలా ఆహ్వానం చెబితే రెండు పార్టీల మధ్య అవగాహన నిజమేనని ఎక్కువ ప్రచారం జరుగుతుంది. ఎందుకంటే గతంలో కేసీఆర్ ఆహ్వానించలేదు..ఇప్పుడెందుకు ఆహ్వానించారని ప్రశ్నించేవారు ఉంటారు. గతంలో ప్రోటోకాల్ పాటించినట్లయితే ఇప్పుడు ఆహ్వానించినా సమస్య ఉండేది కాదు. మొత్తంగా మోదీ తెలంగాణ పర్యటనలో రాజకీయంగా కూడా కొంత క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# అభ్యర్థులను ప్రకటిస్తున్న కేటీఆర్

**హైదరాబాద్ జూలై 1 :**



గులాబీ పార్టీలో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆయా జిల్లాలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు, పార్టీ కేడర్‌పై దృష్టి సారించారు. ఎమ్మెల్యేల పనితీరు బాగుంటే మళ్లీ టిక్కెట్, లేదంటే మరొకరికి ఆ ఛాన్స్ ఇస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ తానూ పాల్గొనబోయే సభలోనే ప్రజల సమక్షంలో క్లారిటీ ఇచ్చేస్తున్నారు. గురువారం నల్లగొండజిల్లా తుంగతుర్తి పర్యటనకు వెళ్లిన మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని సభావేదికపైనే ప్రకటించారు. అంతేకాదు.. గాదరి కిషోర్‌ను 40వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు కేటీఆర్. అయితే ఎమ్మెల్యే టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలి..? సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రి కేటీఆర్ ఈ విషయంపై ఇప్పటికే ఓ సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని డిసైడైనట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపికపై పక్కా క్లారిటీతో ఉండటంతో మంత్రి కేటీఆర్ తన పర్యటనలో అభ్యర్థులను ముందే ప్రకటిస్తున్నారు. అయితే ఎమ్మెల్యేల పనితీరు బాగలేదని తెలిస్తే, ఆ విషయాన్ని అక్కడే చెప్పేస్తున్నట్లు తెలుస్తోంది. నిన్న మహబూబాబాద్ పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇది టిక్కెట్ నిరాకరణకు సంకేతమంటూ నియోజకవర్గంలో ఇదే చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వరంగల్ పర్యటనలో మంత్రి కేటీఆర్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు టికెట్ అనౌన్స్ చేశారు. ఇలా కొన్ని నియోజకవర్గాల్లో ముందే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించేస్తోంది. ఇంకొందరు అభ్యర్థుల విషయంలోనూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఎన్నికలకు ముందే అభ్యర్థుల ప్రకటనతో గులాబీదళంలో ఆ వేడి మొదలైందనే చర్చ నడుస్తోంది.

# మరో రెండేళ్లలో శంషాబాద్ కు మెట్రో

**హైదరాబాద్, జూలై 1:**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్‌పై నిర్మించిన ఇంటర్ ఛేంజ్‌ను మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. నార్సింగి వద్ద రూ.29.50 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించారు. ఔటర్ రింగ్‌రోడ్డుపై నిర్మించిన 20వ ఇంటర్ ఛేంజ్ ఇది. ఔటర్ రింగ్ రోడ్‌పై నిర్మించిన 20వ ఇంటరర్‌ఛేంజ్‌ను ప్రారంభించిన తర్వాత మాట్లాడిన మంత్రి కేటీఆర్... దేశంలో ఏ నగరానికి లేని ప్రత్యేకత హైదరాబాద్ సొంతమని అన్నారు. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై మరో ఇంటర్ చేంజ్ అందుబాటులోకి వచ్చింది. శనివారం ఉదయం నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. గ్రేటర్ చుట్టూ 158 కిమీ మేర ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై ఇప్పటివరకు 19 ఇంటర్ చేంజ్‌లు ఉండగా.. కొత్తగా మరో మూడింటిని ప్లాన్ చేశారు. నార్సింగి, కోకాపేట నియో పోలీస్, మల్లంపేట ప్రాంతాల్లో నిర్మిస్తున్నారు. ముందుగా నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తి కావడంతో ట్రాఫిక్‌ను అనుమతిస్తున్నారు. నార్సింగి ఇంటర్ చేంజ్ నిర్మాణం వల్ల నార్సింగి, మంచిరేవుల, గండిపేట ప్రాంతాల ప్రయాణికులు ఓఆర్ఆర్ మీదుగా వారి గమ్యస్థానానికి వెళ్లేందుకు వీలుగా ఉంటుంది.
అలాగే లంగర్ హౌస్, శంకర్ పల్లి నుంచి వచ్చే వారికి కూడా ఔటర్ రింగ్ రోడ్డు మీద వెళ్లేందుకు ఎంతో సులువుగా ఉంటుంది. నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ? 'ఔటర్ రింగ్ రోడ్డుపై ఇది 20వ ఇంటర్ చేంజ్. డిసెంబర్ నెలలో మరొకటి అందుబాటులోకి వస్తుంది. సర్వీస్ రోడ్డులను విస్తరించాలని సీఎం చెప్పారు. ఔటర్‌పై రోడ్లు బావున్నాయి కాబట్టి 100 నుంచి 120కి స్పీడ్ పెంచాము. రాబోయే 2 ఏళ్లలో ఇక్కడి నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో రైలు వస్తుంది' అని అన్నారు. 'కరోనా వల్ల మూసి సుందరీకరణ చేయలేకపోయాము. మూసి మీద ఔటర్ లాగానే ఎక్స్ప్రెస్ వే కట్టాలని ఆలోచన చేస్తున్నాం. పది వేల కోట్లతో మూసి మీద 14 బ్రిడ్జిలు, స్కై వేలు నిర్మిస్తాం. మెట్రో రైల్‌ను విస్తరణ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. బీహెచ్ఈఎల్ నుంచి మహేశ్వరం వరకు మెట్రో తీసుకురాబోతున్నాం. ఇండియాలో ఎక్కడలేని విదంగా మురికి నీరు శుద్ధి చేయబోతున్నాం. మొదటి ప్లాంట్‌ను కోకపేటలో ప్రారంభిస్తున్నాం' అని కేటీఆర్ తెలిపారు'ఢిల్లీకి వెళ్లి కేంద్రాకి కొన్ని విజ్ఞప్తులు చేసాం. మెహదీపట్నంలో స్కై వాక్ ఏర్పాటు చేయాలని మొదలు పెట్టాం. పక్కనే ఉన్న ఆర్మీ భూములు అవసరం ఉన్నాయి. ఆ భూములపై కేంద్ర మంత్రిని అడిగాం. కొత్త లింక్ రోడ్స్ కావాలన్నాం. ప్రధాన మంత్రి రాష్ట్రానికి రబోతున్నారని తెలిసింది. ఆ లోపే భూములు కేటాయించండని కోరాం. తొమ్మిది ఏళ్లుగా సతాయిస్తున్నారు.. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయకండని విజ్ఞప్తి చేశాం. కోవిడ్ వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయి. లక్ష కోట్ల నష్టం వచ్చింది. ఆగస్ట్ 15 వరకు ఔటర్ చుట్టూ సైకిల్ ట్రాక్ ప్రారంభిస్తాం' అని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అలాంటి నగరంలో మణిహారంలా ఓఆర్ఆర్ ఉందన్నారు. ఇప్పటికే నగరంలో ఫ్లైఓవర్‌లతోపాటు, అండర్‌పాస్‌లు నిర్మించామని తెలిపారు. వీటితోపాటు మూసీనదిపపై బ్రిడ్జిలు కూడా నిర్మించబోతున్నట్టు పేర్కొన్నారు. త్వరలోనే 14 వంతెనలకు శంకుస్థాపన చేయబోతున్నట్టు ప్రకటించారు.
మూసీనదిపై నిర్మించే వంతెనల్లో భాగంగా శంషాబాద్ నుంచి నాగోల్ వరకు 55 కిలోమీటర్ల మేర ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించబోతున్నట్టు తెలిపారు కేటీఆర్. దీనికి 15వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. మరోవైపు మెట్రో విస్తరణ విషయంలో కూడా పనులు ఊపందుకోనున్నాయని తెలిపారు. రెండున్నరేళ్లలో శంషాబాద్ వరకు మెట్రో విస్తరణ పూర్తవుతుందన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి కందుకూరు ఫార్మాసిటీ మెట్రో నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. హైదరాబాద్‌లో 100 శాతం మురుగునీటి శుద్ధి జరుగుబోతోందన్నారు. కేటీఆర్. దీని కోసం దాదాపు నాలుగు వేల కోటల ఖర్చుతో 31 ఎస్టీపీ ప్లాంట్‌లు నిర్మించబోతున్నట్టు కూడా తెలిపారు. మొదటికి కోకాపేటలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాట్లు పూర్తి

**ఖమ్మం**

సిని నటుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, సీనియర్ ఎన్ టిఆర్ విగ్రహ ఆవిష్కరణకు విగ్రహ కమిటీ సభ్యులు చక చక పనులు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని లకారం చెరువు మద్యలో ఎన్టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటుకు సన్నాహాలు జరిగాయి. విగ్రహాన్ని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. లకారం చెరువు మద్యలో ఎన్టీఆర్ శ్రీకృష్ణుడి అవతారంలో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎన్.ఆర్.ఐ లు , మంత్రి అజయ్ కుమార్ లు కలసి నిర్ణయం తీసుకున్నారు. మే నెల 28న ఎన్టిఆర్ శతజయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలని అనుకున్నారు. అప్పటికే విగ్రహం లకారం ట్యాంకు బండ్ వద్దకు వచ్చినప్పటికి కోర్టు వివాదాల వల్ల ప్రతిష్టాపన కార్యక్రమం నిలిచిపోయింది. అయితే శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న విగ్రహంను పెట్ట వద్దంటూ యాదవ సంఘాలు, కొన్ని హిందు సంఘాలు కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు విగ్రహ ఆవిష్కరణను నిలిపివేసింది. లకారం ట్యాంక్ పక్కనే అనుకుని ఉన్న ప్రవేటు స్థలాన్ని ఆ స్థల యజమాని ఎన్టీఆర్ అభిమాని పెండ్యాల వెంకటేశ్వర రావు దాదాపు కోటిన్నర స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో అక్కడ నిర్మాణ పనులు పూర్తి చేసి ఆవిష్కరణకు తుది మెరుగులు దిద్దుతున్నారు.

# అప్పుడే సీఎం పోస్టు కోసం పోటీ

**హైదరాబాద్, జులై 1:**

కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్?పార్టీకి వేవ్? వచ్చింది.దీంతో పార్టీలోని కొందరు నాయకులు ఇప్పట్నుంచే పదవులపై కన్నేశారు. ఏకంగా సీఎం పోస్టుపై పోటీ పెరిగింది. తమ సామాజిక వర్గానికి ఇవ్వండని ఒకరు.. మాకే కావాలంటూ ఇంకొందరు లీడర్లు ఢిల్లీలోని హై కమాండ్‌కు ప్రపోజల్స్ పెట్టినట్లు సమాచారం. ఇటీవల ఏఐసీసీ మీటింగ్ తర్వాత పలువురు నేతలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి రిక్వెస్టు లెటర్లను పంపినట్లు తెలిసింది.ఇందులో బీసీలకు ఇవ్వాలని కొందరు.. దళితులకే ఇవ్వాలని మరికొందరు.. రెడ్డిలకు ఇస్తే పార్టీ మెరుగుపడుతుందని ఇంకొందరు సోనియాకు పంపిన లేఖల్లో కోరినట్లు సమాచారం. అయితే ఈ లెటర్స్‌పై సోనియా ఘాటుగానే రిప్లయ్ ఇచ్చారు. ముందు అందరూ సమిష్టిగా పార్టీని గెలిపించాలని, పార్టీ నియమ నిబంధనల ప్రకారం పోస్టులు తప్పకుండా వస్తాయని రాష్ట్రానికి చెందిన ఓ సీనియర్?నేతతో చెప్పినట్లు పార్టీ వర్గాల్లో అంతర్గతంగా చర్చ జరుగుతున్నది.రాష్ట్రంలో ఎన్నికలే కాలేదు.. కాంగ్రెస్?పవర్‌లోకి రాకముందే కేబినెట్ కూర్పుపై గాంధీభవన్‌లో చర్చ మొదలైంది.

తాము ఈసారి ఫలానా శాఖ తీసుకుంటామని కొందరు సీనియర్లు అడ్వాన్స్‌గా అనుచరులతో చెప్పుకుంటున్నారు. మంత్రి మండలిలో తమకు కూడా అవకాశం కల్పించాలని మరికొందరు నేతలు టీపీసీసీ పెద్దలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయం ఆ నోట ఈ నోట తెలిసి హైకమాండ్ వరకు వెళ్లింది. తెలంగాణలో పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని, అప్పటి వరకు పదవులు గురించి ప్రస్తావించవద్దని ఏఐసీసీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు టర్మ్‌లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్?పార్టీకి ఎదురుదెబ్బలే తగిలాయి. దీంతో ఈసారి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో ముందుకు వెళు న్నది. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రజల్లో కాంగ్రెస్‌కు మద్దతు పెరగడంతో నేతల్లో ఆటోమెటిక్‌గా ఇప్పట్నుంచే ఆశలు మొదలయ్యాయి.సీనియర్లంతా పదవులపై చర్చించుకోవడం గమనార్హం. పైగా పార్టీ నిర్వహించిన ఇంటర్నల్?సర్వేల్లోనూ పాజిటివ్ రిపోర్టు రావడంతో ఇప్పుడు నేతలంతా నూతనోత్సాహంతో పనిచేస్తున్నారు. హై కమాండ్ దృష్టిలో పడేందుకు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. రాహుల్?గాంధీ, రేవంత్ రెడ్డి మార్కులు పొందేందుకు చాలా మంది లీడర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# గోదావరిజిల్లాలో జనసేనవైపే సినీ గ్లామర్

**ఏలూరు, జులై 1**



ఉభయగోదావరిజిల్లాలో వారాహి యాత్రతో జనసేనలో జోష్ పెరిగింది. పవన్‌కల్యాణ్ ప్రతి సభలో సినిమా మైలేజ్ పొందేందుకు చూస్తున్నారు. తన ప్రసంగంలో టాలీవుడ్ హీరోల అభిమానుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ప్రభాస్, మహేష్‌బాబు, జూనియర్ ఎన్టీయార్, రాంచరణ్, అల్లు అర్జున్ పేర్లను ప్రస్తావించారు పవన్.వారాహి మొదటి విడతయాత్రలో ప్రతీసభలోనూ టాలీవుడ్ హీరోల ఫ్యాన్స్‌ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్. ప్రభుత్వంపై తన ఆవేశపూరిత ప్రసంగంతోపాటు సభకు వచ్చిన కార్యకర్తల అభిమాన హీరోల పేర్లను ప్రస్తావిస్తూ వారి ఫ్యాన్స్‌కు బూస్ట్ ఇస్తున్నారు. తానూ అందరి సినిమాలు చూస్తాను. తనకు ప్రభాస్, మహేష్, జూనియర్ ఎన్టీఆర్, మెగాస్టార్ చిరు, అల్లు అర్జున్, రామ్ చరణ్ ఇలా అందరు హీరోలు ఇష్టం.. మీరు ఏ హీరోని అభిమానించినా మీ ఓటు మాత్రం తనకే వేయాలని, రాజకీయంగా సపోర్ట్ చెయ్యాలని చెబుతూ వస్తున్నారు. ఇక ఈ మధ్య ప్రభాస్ సొంత ఊరు నరసాపురంలో ఏర్పాటైన సభలోనూ పవన్‌కల్యాణ్ ఆయన అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. జనసేనకు మద్దతివ్వాల్సిందిగా ప్రభాస్ అభిమానుల్ని కోరారు. ఇదే వారాహి సభలో ఇంతకుముందు తారక్ గురించి ప్రస్తావిస్తూ ఆయన అభిమానుల మనసు గెలుచుకున్నారు.వారాహి మొదటివిడత ముగింపు సభ జరిగిన భీమవరంలో జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్ ఫ్యాన్స్ రావడం అందరినీ ఆకట్టుకుంది. జనసేన అధ్యక్షుడికి తమ మద్దతు ప్రకటించారు ఎన్టీఆర్ అభిమానులు. జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేనందున పవన్‌కు మద్దతు ఇస్తున్నామన్నారు. మెగాస్టార్, రామ్‌చరణ్, ప్రభాస్, జూనియర్ ఎన్టీయార్‌కు అభిమానులు ఎక్కువ ఉన్నారన్నారు పవన్. తన అభిమానులు కూడా పర్లేదనుకోండి కొద్దిగా అంటూ మరోసారి ఇతర స్టార్స్ ఫ్యాన్స్‌ని హృదయాలని టచ్ చేశారు పవన్‌కల్యాణ్.మొత్తానికి వారాహి యాత్రలో సినీ మైలేజ్ పెంచుకునేందుకు పవన్‌కల్యాణ్ అన్నీ అస్త్రాలను వాడేశారు. ఇక ఉభయగోదావరిజిల్లాలో సినీ గ్లామర్ జనసేనవైపే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు.

# దసరా నాటికి టీడీపీ లిస్ట్...

**విజయవాడ, జులై 1:**

తెలుగుదేశం పార్టీలో అభ్యర్థుల ఎంపిక అనే ప్రక్రియ నామినేషన్ల వరకూ ఉంటుంది . పోటీ ఉన్న నియోజకవర్గాల్లో అయితే నామినేషన్ల ఉపసంహరణ వరకూ ఉంటుంది. ఎవరు ఎక్కువ ఒత్తిడి తెస్తే వారికి చాన్సిస్తారు. అలాంటి రాజకీయం వల్ల.. చివరి క్షణంలో నేతలు రెబల్స్ గా మారుతూ పార్టీకి నష్టం చేస్తున్నారు. అయితే అదే సాగింది. ఈ సారి మాత్రం చంద్రబాబు ముందుగానే అభ్యర్థుల్ని ఖరారు చేస్తున్నారు. ఇంచార్జులుగా ప్రకటిస్తూ..వారే అభ్యర్థులన్న సంకేతాలు పంపుతున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గానికి కన్నా లక్ష్మీనారాయణను ఇంచార్జ్ గా నియమించారు. నెల్లూరు సిటీకి పొంగూరు నారాయణను ప్రకటించారు. పోటీ ఉన్న ఇతర నియోజకవర్గాలకు కూడా ఇంచార్జులను ప్రకటిస్తూ పోతున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను ఆయన స్వయంగా తెలుసుకుంటూ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారు. గతంలో మాదిరిగా ఎటువంటి ఒత్తిళ్ళు , ఇతర అంశాలు ప్రభావితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పార్టీ నేతలకు ఇదే అంశాన్ని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని తీరు, నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులు ఆధారంగా టిక్కెట్లు ఇస్తామని ఎటువంటి ఒత్తిడికి లొంగేది లేదని తేల్చి చెబుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముందస్తుగానే అభ్యర్దులను ప్రకటించే యోచనలో ఉన్న టీడీపీ అధిష్టానం ఇప్పుడు ఆ మేరకు కసరత్తును మొదలు పెట్టింది. గతంలో చేసిన సర్వే నివేదికలు, పార్టీ వ్యూహకర్తలు ఇచ్చిన సమాచారం, ప్రస్తుతం సేకరించిన వివరాల ఆధారంగా అభ్యర్దుల కూర్పుపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గాల్లో స్దానిక ప్రజల నాడీ, క్యాడర్‌కు అనుగుణంగా ఉన్న నేతలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజక వర్గాల్లో ఈ మేరకు మార్పులు, చేర్పులు చేసిన అధిష్టానం ఇప్పుడు తాజాగా సర్వేలు నిర్వహిస్తూ నివేదికలను తయారు చేస్తోంది.పార్టీ అధికారంలోకి రావాలంటే ముందు సంస్థాగత ప్రక్షాళన అవసరమని నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు ఆ దిశగానే నిర్ణయాలు తీసుకుంటున్నారు. బలమైన అభ్యర్దులను రంగంలోకి దింపి సత్తా చాటాలన్న యోచన లో ఆ పార్టీ అధినేత ఉన్నారు.అసెంబ్లీ ,పార్లమెంటు అభ్యర్థులను దసరా నాటికి దాదాపు ఖరారు చేయాలన్న నిర్ణయానికి టీడీపీ అధిష్టానం వచ్చింది. ఎన్నికల ప్రధాన మ్యానిఫెస్టోతో పాటు 80 మంది అభ్యర్దులను ప్రకటించాలన్న భావనలో ఆ పార్టీ ఉంది. నియోజకవర్గాలలో నేతలు ముందస్తుగానే పని చేస్తే గెలుపు తథ్యమన్న దీమాలో ఉన్న అధినాయకత్వం ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. ఈ లోగా కొత్త, పాత నేతల మధ్య సమన్వయం , నియోజకవర్గాల్లో పార్టీ నేతల ఆధిపత్య పోరుకు చెక్ పెట్టవచ్చని భావిస్తున్నారు. ఆర్థిక, అంగబలం ఉన్న నేతలతో పాటు కొత్త వారికి ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించనున్నారు. అనేక మంది సీనియర్లకు ఈ సారి చంద్రబాబు టిక్కెట్ నిరాకరిస్తున్నారని చెబుతున్నారు. నలభై శాతం యువతకు టిక్కెట్లిస్తారు.

# సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన ప్రజాప్రతినిధులు

**శ్రీకాకుళం**

సంతబొమ్మాలి సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టిన సందర్భంగా అధికారులపై వైయస్సార్ పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి సీరియస్ వివరాల్లోకెళ్తే ప్రజా సమస్యలను మండల సర్వసభ సమావేశానికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపించవలసిన సంతబొమ్మాలి మండల సర్వసభ్య సమావేశం అభాసి పాలైంది మండలానికి చెందిన పూర్తిస్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు కావలసి ఉన్నప్పటికీ ముక్కుబడిగా సభ్యుల హాజరు కావడంతో సదాసీదాగా సమావేశం నిర్వహించారు అయితే ఈ సమావేశంలో మహిళ ప్రజాప్రతినిధులకు బదులు వారి బినామీ నాయకులే హాజరు కావడం చర్చనీయాంశం అయింది అంతేకాకుండా అధికారులు తీరుపై బినామీ సభ్యులు వ్యాధులు చేయడంతో అధికారుల ఆ వాక్కయ్యారు హౌసింగ్ ఏఈ, సంతబొమ్మాలి ఎమ్మార్వో పనితీరుపై తీవ్ర స్థాయిలో ప్రజల ధ్వజమెత్తారు, చేయలేకపోతే సెలవు పై వెళ్ళిపోవాలన్న పలువురు డిమాండ్ చేశారు దీనితో హౌసింగ్ ఏఈ, ఎమ్మార్వో పై దువ్వాడ వాన్ని తీవ్ర స్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్న టెక్కలి నియోజకవర్గం లో కింజరాపు కుటుంబం పనులే జరుగుతున్నాయని దువ్వాడ వాని కి సంతబొమ్మాలి ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు ఫిర్యాదు చేయడం సర్వత్ర చర్చనీయాంశమైంది.మెడికల్ ఆఫీసర్ పై బోరుభద్ర ఎంపీటీసీ ప్రతినిధి చెన్నారావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారుక్రమశిక్షణ లేదుఅంటు సమావేశానికి వచ్చిన సభ్యులపై ఆగ్రహంతో విరుచుకుపడ్డ దువ్వాడ వాణి ఈ ప్రభుత్వంలో వాలంటీర్ గా ఉన్నంత విలువ సర్పంచులకు ఎంపీటీసీలకు లేదన్న భావనపాడు సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సౌత్ ఈస్టర్ రైల్వే జీఎం అర్చనా జోషిపై వేటు

## ఒడిషా రైలు ప్రమాద ఘటన కారణం



**భువనేశ్వర్, జులై 1:**

ఒడిషాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో నెల రోజుల తరువాత రైల్వే శాఖలో ఉన్నతాధికారిపై వేటు వేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. భారతీయ రైల్వే చరిత్రలోఅత్యంత ఘోరప్రమాదాల్లో ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల ప్రమాదం ఒకటి. జూన్ 2న బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 291 మంది మరణించగా.. 1,100 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై కుట్ర కోణంలో సీబీఐ విచారణ నిర్వహిస్తున్న సంగతి విధితమే. అయితే ప్రమాదం జరిగిన నెల రోజుల తర్వాత సౌత్ ఈస్టర్న్ రైల్వే జనరల్ మేనేజర్ అర్చనా జోషిపై ప్రభుత్వం వేటువేసింది. ఆమె స్థానంలో కొత్త జీఎంగా అనిల్ కుమార్ మిశ్రాను క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ నియమించింది. ఈ ఘటనలో ఇప్పటికే ఎస్ఈఆర్‌కు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులపై రైల్వే బోర్డు వేటువేసిన విషయం తెలిసిందే. వారిలో ఖరగ్‌పూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ శుజాత్ హష్మీ, ఎస్ఈఆర్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ పీఎం సిక్దర్, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ చందన్ అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ డీబీ కేసర్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎండీ ఓవైసీ ఉన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత వందలాది మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిలో 81 మృతదేహాలు ఇంకా అక్కడే ఉన్నాయి. మృతదేహాలు తమ వారివే అని పలువురు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరించారు. చనిపోయిన వారిని గుర్తించేందుకు ఆయా నమూనాలను డీఎన్ఏ పరీక్ష కోసం ఢిల్లీ పంపారు. కాగా 29 నమూనాలకు సంబంధించిన డీఎన్ఏ రిపోర్టులు అందినట్లు భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సులోచనా దాస్ తెలిపారు. దీంతో మృతుల బంధువులకు ఈ సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. గుర్తించిన 29 మృతదేహాల్లో ఐదింటిని వారి బంధువులకు అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారి ఊర్లకు మృతదేహాల తరలింపు కోసం రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాలను ఊర్లకు తీసుకెళ్లని పక్షంలో బంధువుల విన్నపం మేరకు అంత్యక్రియల కోసం భువనేశ్వరంలోని రెండు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసినట్లు మేయర్ సులోచనా దాస్ తెలిపారు. మూడు రైళ్ల ప్రమాదంలో మరణించిన 291 మందిలో 52 మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడించారు.

# అభివృద్ధికి మారుపేరు రామగిరి లావణ్య

## అంతర్జాతీయ అవార్డు ఆమె సొంతం

## చిన్న వయసులోనే అవార్డు రావడం హర్షనీయం



**కమాన్ పూర్**

వయసులో చిన్న....పెద్దపెద్ద అవార్డులు ఆమె సొంతం..ఏకంగా అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక కావడం అందుకోవడం హర్షనీయం హర్షనీయం...పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికీ చెందిన గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య న్యూ ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఉమెన్ పార్లమెంటు అవార్డ్ న్యూ ఢిల్లీలో సామ్రాట్ హోటల్ అందుకున్నారు .మరియు ప్రపంచ వ్యాప్తంగా 46 దేశాల మహిళలు ఈ అవార్డ్ న్యూ ఢిల్లీలో అందుకున్నారు. మరియు భారత దేశం నుంచి 10 మంది మహిళలు ఈ అవార్డ్ అందుకున్నారు. అందులోనుండి మన తెలంగాణకు చెందిన రామగిరి మండలం ముస్త్యాల చెందిన సర్పంచ్ రామగిరి లావణ్య కు రావడం అదృష్టం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు నాకు ఈ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు .మరియు నేను 46 దేశాల మహిళల తో ఈ అవార్డు తీసుకోవడం
ఎంతో ఆనందంగా ఉందన్నారు మరియు ప్రపంచ దేశాలలో ముస్త్యాల గ్రామ పేరును నిలబెట్టాననీ అన్నారు మరియు ఈ అవార్డ్ ముస్త్యాల గ్రామ ప్రజలకు అంకితం అని సర్పంచ్ అన్నారు మరియు ప్రపంచ వ్యాప్తంగా 46 దేశాల మహిళలను భారతదేశం నుంచి 10 మంది మహిళలు మొత్తం 56 మంది మహిళలు ఇంటర్ నేషనల్ ఉమెన్ పార్లమెంటు అవార్డ్ అందుకున్నారు అని సర్పంచ్ అన్నారు మరియు వివిధ దేశాల వాళ్ళ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు మరియు ప్రపంచ స్థాయిలో తెలంగాణా నుండి పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామాన్ని చాటి చెప్పానని సర్పంచ్ అన్నారు. లావణ్య కు అవార్డు రావడం మా గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని ముస్త్యాల ప్రజలు ఆనందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీలకు సర్కారు పెద్దపీట

## -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల**

గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యంకు గురైన బీసీల సంక్షేమం కోసం తెలంగాణ సర్కారు పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.శనివారం గాంధీ నగర్ లో తెలంగాణ బీసీ సంక్షేమ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం,నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రమిచ్చారు. సానుకూలంగా స్పందించి సాయపడుతానన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలోనే ఏ ప్రధాని,ముఖ్యమంత్రులు చేయని రీతిలో 12 బీసీ ఆత్మ గౌరవ భవనాలకు కోకాపేట ,ఉప్పల్ భగయత్ లో 87 ఎకరాల భూమి తో పాటు రూ.95 కోట్లు నిధులను మంజూరు చేయడం కేసీఆర్ విజన్ కు నిదర్శనమన్నారు. చేశారన్నారు.టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో అత్యధిక కుటుంబాలకు ఆసరా పెన్షన్లు,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,వివిధ సంక్షేమ పథకాలు గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అందిస్తున్నారని,పలు కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మాణం కు నిధులు మంజూరు చేశారని కొనియాడారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హయాంలో నియోజకవర్గంలో విద్య,వైద్యం,వ్యవసాయ,విద్యుత్,నీటి పారుదల రంగాల్లో పదేండ్లలో నూరేళ్ళ ప్రగతి కనపడు తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక కువిమర్శలు చేస్తున్నారని,ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సతీష్ రాజు, కార్యదర్శి బందారి విజయ్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.యాకూబ్,యువజన జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్,కార్యదర్శి పంబాల రాం కుమార్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి
శ్రీమంజరి,విద్యార్థి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,మున్సిపల్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్, నాయకులు సమి0డ్ల శ్రీనివాస్,నారాయణ,దేవేందర్,జిల్లా బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రినారాయణపై ఎమ్మెల్యే అనిల్ సంచలన వ్యాఖ్యలు

**నెల్లూరు**

మాజీ మంత్రి నారాయణ పై సిటీ ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ సంచలన కామెంట్స్ చేసారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను ఓడించేందుకు డబ్బులు పంపారని ఆరోపణలు గుప్పించారు. తనకు పంపిన డబ్బులు వాపస్ పంపానన్న అనీల్ అన్నారు. సందర్భం రానందున ఇన్నాళ్లు ఈ విషయం బయట పెట్టలేదు. తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నా.. అవసరమైతే ప్రమాణానికి సిద్ధమని అన్నారు. టిడిపిలో జెండా మోసిన వారిని మోసగించడం మామూలే. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అబ్దుల్ అజీజ్ ల పరిస్థితి ఇందుకు నిదర్శనం. తాను లోకేష్ పై చేసిన విమర్శలకు జిల్లా వ్యాప్తంగా టిడిపి అలెర్ట్ అయిందంటే తన బలమెంతో అర్థమవుతోంది. నారాయణ పై తాను చేసిన ఆరోపణలు కాదనగలరేమో చెప్పాలని అనిల్‌అన్నారు.

# వలస నేతలకు హ్యాండేనా...

**హైదరాబాద్, జూలై 1:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వేడి పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ప్రస్తుత శాసనసభ్యులు సీనియర్ బీఆర్ఎస్ నాయకులతో పాటు, ముఖ్యంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి మారిన నియోజకవర్గాలలో, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల నుండి బీఆర్ఎస్ ఎన్నికల టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. దీంతో బీఆర్ఎస్ సందిగ్ధంలో పడింది. పార్టీలోని వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత కుమ్ములాటలు మరింత రక్తి కట్టిస్తున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యర్థుల నుంచి ప్రతికూల ప్రచారాలు రూపుదిద్దుకుంటున్నాయి. అంతర్గతపోరుకు ఆజ్యం సర్వే రిపోర్టులు సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తూ టార్గెట్ ను పేలవంగా చూపిస్తున్నాయి. ఇంకా, తమకు టిక్కెట్లు నిరాకరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారనే ప్రకటనలతో ఇలాంటి పోస్ట్‌లు అప్‌లోడ్ అవుతున్నాయి. దీంతో పలువురు నేతలు బీఆర్ఎస్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో పోటీ చేయడానికి ఖచ్చితంగా టిక్కెట్ కోసం తమ అన్వేషణలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరాలని చూస్తున్నారు. 2018 లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌కి మారిన సబితా ఇంద్రారెడ్డి ప్రాథినిధ్యం వహిస్తున్న ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం నుండి తనకు టిక్కెట్టు హామీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు తీగల కృష్ణా రెడ్డి బెదిరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే వారు కూడా కేసీఆర్, కేటీఆర్ ముందు బలప్రదర్శన చేస్తున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌ని స్వాగతించడానికి ప్రధాన ప్రదేశాలలో హోర్డింగ్‌లు, కటౌట్‌లు పెట్టడానికి ఆశావహులు కూడా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. ఈ పోటీ గ్రూపుల మధ్య భౌతిక ఘర్షణలకు కూడా దారితీస్తోంది. రెండు రోజుల క్రితం కేటీఆర్ స్కైవాక్‌ను ప్రారంభించేందుకు ఉప్పల్‌కు వెళ్లగా.. అక్కడ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సోదరుడు బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ భర్త మోతె శోభన్ రెడ్డి బల ప్రదర్శన దిగడం అధికార పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి మారిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి టికెట్ విషయంలో బీఆర్ఎస్ నేత ఎం. రామ్‌మోహన్‌గౌడ్‌తో వాగ్వాదానికి దిగగా, టికెట్ ఇవ్వకుంటే పార్టీ నుంచి వైదొలుగుతానని రామ్‌మోహన్ గౌడ్ బెదిరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బండి రమేష్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు ఆర్. నాగేందర్, వి. జగదీశ్వర్ గౌడ్ నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న చేవెళ్ల ఎంపీ జి. రంజిత్ రెడ్డి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. మేడ్చల్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మల్లారెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు 2016లో టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి ఫిరాయించడంతో 2018లో సుధీర్‌రెడ్డి స్థానంలో మల్లారెడ్డికి మేడ్చల్ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. సుధీర్ రెడ్డి అప్పుడు తిరుగుబాటు చేయకపోయినా, ప్రస్తుతం మేడ్చల్ టికెట్ డిమాండ్ చేస్తూ పార్టీపై తిరుగుబాటు చేస్తున్నారు. ముషీరాబాద్ లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ కు స్థానిక బీఆర్ ఎస్ నాయకులు ఎంఎన్ శ్రీనివాసరావు, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డిల నుంచి వ్యతిరేకత ఎదురవుతోంది. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌పై స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, డీపీరెడ్డి, బీఆర్ఎస్ గోల్నాక కార్పొరేటర్ డి. లావణ్య భర్త డి. శ్రీనివాస్‌గౌడ్‌ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇవి కాకుండా, పార్టీ నాయకత్వం తమకు టిక్కెట్లు నిరాకరించిన సందర్భంలో కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి స్థానంలో తమ బంధువులను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది సమస్యను మరింత జటిలం చేస్తుంది.

# అదిలాబాద్ లో నూతన మండలాలు

**అదిలాబాద్, జూలై 1:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో నూతన జిల్లాలతో పాటు నూతన మండలాలు ఇదివరకే ఏర్పడ్డాయి. అయితే ఆదిలాబాద్ జిల్లాలోను కొత్తగా మండలాలు ఏర్పడినా ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా అదిలాబాద్ జిల్లాలో సోనాల, సాత్నాల నూతన మండలాలు ఏర్పాటు చేయాలని గత కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. అయితే ఆ కల ఎట్టకేలకు నెరవేరింది.

ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా కొన్ని నూతన మండలాలు ఏర్పాటు చేయాలని గత కొద్ది రోజులుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న తరుణంలో.. శుక్రవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సిఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో పార్లమెంట్ సభ్యులు మాజీ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి సిఎం కేసీఆర్ దృష్టికి నూతన మండలాల విషయాన్ని తీసుకెల్లారు. దీంతో వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ తన ఫోన్ లో అధికారులతో మాట్లాడి నూతన మండలాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో వారు సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో నూతనంగా సోనాల, సాత్నాల, బోరజ్ మూడు మండలాల పేర్లు ఖరారైనట్లు వారు తెలిపారు. ప్రజల వెసులుబాటు, సకల సౌకర్యాల కొసం నూతన మండలాల ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆ మండలాల్లోనీ ప్రజలు తమ ప్రజా ప్రతినిదులైన మాజీ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే జోగు రామన్న లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ ను కలిసిన వారిలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, తాంసి, భీంపూర్ జడ్పీటీసీలు టి. రాజు, కుమ్రం సుధాకర్ తదతరులు ఉన్నారు.

# దగ్గుబాటికి స్వల్ప అస్వస్థత

**కాకినాడ, జూలై 1:**



మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి శనేశ్వర స్వామి ఆలయం వద్దకు శని త్రయోదశి సందర్భంగా పూజలు నిర్వహించేందుకు వెళ్లారు దగ్గుబాటి.. అయితే, శని దోషం కోసం తైలాభిషేకం చేయిస్తుండగా.. ఆయనకు కళ్లు తిరిగి ఇబ్బంది పడినట్టు తెలుస్తోంది.. ఇక, వెంటనే ఆయనను సన్నిహితులు ఆలయం వద్ద కొద్దిసేపు సేద తీర్పించారు.. పూజా కార్యక్రమాలు పూర్తి కాకముందే ఆయన అస్వస్థకు గురయ్యారు.. అయితే, కుటుంబసభ్యులు, సన్నిహితులు పూజా కార్యక్రమాలు పూర్తి చేసే వరకు ఆయన అక్కడే కూర్చుండిపోయారు.. కాగా, దగ్గుబాటి వెంకటేశ్వరరావు గతంలోనూ అస్వస్థతకు గురయ్యారు.. గుండె నొప్పి రావడంతో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్న విషయం విదితమే. మరోవైపు.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాలకు పూర్తిగా దూరం అవుతున్నట్టు సంచలన నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. ఆ మధ్య బాపట్ల జిల్లా ఇంకొల్లులో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తాను, తన కుమారుడు హితేష్ చెంచురామ్ ఇద్దరం రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించారు. ఇంకొల్లుతో తనకు ఎంతో అనుబంధం ఉందని, అందుకనే తన మనసులోని మాటను ఇక్కడ బయటపెట్టినట్టు చెప్పారు. ఒకప్పటి రాజకీయాలు, ప్రస్తుత రాజకీయాలకు ఏమాత్రం పొంతన లేదన్న వెంకటేశ్వరరావు.. డబ్బుతో రాజకీయం, కక్ష సాధింపులకు దిగడం తమ కుటుంబానికి అలవాటు లేదన్నారు. అందుకనే రాజకీయాలకు తాము పూర్తిగా స్వస్తి చెబుతున్నట్టు చెప్పుకొచ్చారు.. కాగా, స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి పెద్ద అల్లుడైన దగ్గుబాటి వెంకటేశ్వరరావు.. పర్చూరు నుంచి అసెంబ్లీకి పలుమార్లు ప్రాతినిధ్యం వహించారు. మంత్రిగా సేవలు అందించారు.. అలాగే, లోక్‌సభ, రాజ్యసభకు కూడా ప్రాతినిధ్యం వహించిన ఆయన.. 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు.. ఆయన రాజకీయాలకు గుడ్‌బై చెబుతూ నిర్ణయం తీసుకోగా.. ఆయన భార్య, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి.. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతోన్న విషయం విదితమే.

# ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న రాహుల్

**ఖమ్మం, జూలై 1:**

ఖమ్మంలో ఆదివారం జరిగే తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అయన అనుచరగణం చేరిక, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు రెండిటికి కలిపి సంయుక్తంగా నిర్వహిస్తున్న సభ కావడంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గతంలో ఎన్నడూ ఎవరూ నిర్వహించనంత భారీగా ఈ సభను నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఖమ్మం సభా వేదిక నుంచే రాహుల్ గాంధీ తెలంగాణ ఎన్నికల కోసం సమర శంఖం పూరించనున్నారనే ప్రచారం సాగుతోంది. అందుకే సభకు జనసమీకరణ, ఇతర ఏర్పాట్లపై ఖమ్మంలో సన్నాహక సమావేశం నిర్వహించింది. అయితే ఖమ్మం కాంగ్రెస్ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి రెండు కళ్ళు .. తమ మూడో కన్ను శ్రీనివాస రెడ్డి అని రేవంత్ అన్నారు. శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని, అలానే శ్రీనివాస్‌రెడ్డి తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీనీ పాతాళానికి తొక్కుతారన్నారు. సభ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టీసీ బస్సులను ఇచ్చినా ఇవ్వకున్నా సొంత వాహనాల్లో సభకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై మంత్రి హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు పొంగులేటిని ఆర్థిక ఉగ్రవాదిగా పోల్చిన భట్టి విక్రమార్కకు నేడు ఎలా ముద్దయ్యాడని ప్రశ్నించారాయన. శకుని పాత్ర పోషించిన వాళ్లంతా వెళ్లిపోవడం మంచిదే అయ్యిందన్నారు. ఖమ్మంలో గత ఎన్నికల్లో ఒకటి గెలిచి తొమ్మిది ఓడిపోయాం.. ఇప్పుడు 9 గెలిచి, ఒకటి ఓడిపోతామని జోస్యం చెప్పారు హరీష్‌రావు. కాగా, ఖమ్మం సభా వేదిక నుంచి ఎన్నికల హామీలను రాహుల్ గాంధీ ప్రస్తావిస్తారని తెలుస్తోంది. అందుకే సభకు జన సమీకరణపై నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు భేటీ అయ్యి, సభ ఏర్పాట్లపై చర్చించారు. మొత్తంగా షెడ్యూల్‌కి ముందే ఎన్నికలకు రెడీ అవుతోంది కాంగ్రెస్. ఖమ్మం సభ ద్వారా ఎన్నికల కౌంట్ డౌన్ మొదలు పెట్టనుంది.

# పొంగులేటీ పువ్వాడ మధ్య పొలిటికల్ వార్

**ఖమ్మం, జూలై 1, (న్యూస్ పల్స్):**





ఖమ్మం వేదికగా జూలై 2న జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం పార్టీలోకి చేరనున్నారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే సభ జరగడానికి గంటలు మిగిలిన తరుణంలో ఖమ్మంలో రాజకీయ సెగలు మొదలయ్యాయి. స్థానిక లీడర్లు అయిన పొంగులేటి–మంత్రి అజయ్ వర్గాల మధ్య వాతావారణం హీటెక్కుతోంది. ఒకరిపై మరొకరు 'సై అంటే సైసై' అంటున్నారు. అక్కడితో ఆగక లేఖాస్త్రాలు, పోస్టర్లతో పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఇదిలా కొనసాగుతుండగానే పొంగులేటి అనుచరులైన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, చీకటి కార్తిక్‌లకు మంత్రి అజయ్ వర్గం వార్నింగ్ ఇచ్చారు. 'మంత్రిపై చిల్లర కామెంట్లు చేసినవాళ్లు క్షమాపణ చెప్పాలని, కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని లేదంటే శవాలు కూడా దొరకవంటూ' వార్నింగ్ ఇచ్చారు. కాగా, తన ఆనుచరులకు వస్తున్న వార్నింగ్‌లపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. 'నా అనుచరులను చంపుతామని బెదిరిస్తున్నారు. వార్నింగులకు భయపడేది లేదు. వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారు' అని పొంగులేటి పేర్కొన్నారు. ఇక ఖమ్మం వేదికగా జరగబోయే కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. పొంగులేటి శ్రీనివాసరావు, జూపల్లి క?ష్ణారావు, వారివారి అనుచరులు అంతా.. రాహుల్ సమక్షంలో ఖమ్మం ప్రజల ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. పెద్ద ఎత్తున రాజీనామాలుఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున రాజీనామా బాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కనకయ్యతో పాటు ఆయన అనుచరులు, ఇల్లందు నియోజకవర్గవ్యాప్తంగా పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తం 56 మంది సర్పంచ్‌లు, 26 మంది ఎంపీటీసీలు కారు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. వీరంతా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి వెంట చాలామంది వెళ్లే అవకాశం కనిపిస్తోంది. జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సీనియర్ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం వెంకట్రావ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వెంట ఉన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా పొంగులేటి వెంట వెళ్తారని ప్రచారం జరుగుతోంది. వీరందర్నీ ఇంకా బీఆర్ఎస్ సస్పెండ్ చేయలేదు. వారే రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని నియోజకవర్గాలకు తన తరపున అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. తాను ఏ పార్టీలోకి వెళ్లినా వారందరికీ టిక్కెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చా?. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ చేరడంతో రెండు నియోజకవర్గాలు తప్ప..అన్ని నియోజకవర్గాల బాధ్యతలూ ఆయనకే ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో చేరికలు భారీగా ఉండటం రాజకీయవర్గాలు సహజ పరిణామంగా చెబుతున్నాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అచ్చంపేట, గద్వాల, నాగర్? కర్నూల్, అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్, మక్తల్ నియోజక వర్గాల్లో సొంత వర్గం ఉంది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్? తరపున కొల్లాపూర్ లో పోటీ చేసిన జూపల్లి.. కాంగ్రెస్? అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ ?రెడ్డి చేతిలో ఓడిపోయారు. హర్ష వర్ధన్?రెడ్డి గెలిచిన తర్వాత బీఆర్ఎస్?లో చేర్చుకోవడంలోనూ వీరిద్దరూ కీ రోల్? పోషించారన్న టాక్? ఉంది. జూపల్లి సస్పెన్షన్?కు గురి కావడంతో ఉమ్మడి జిల్లాలోని అసమ్మతి నేతలు ఆయనతో టచ్?లోకి వచ్చినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్?కు రాజీనామా చేసిన వనపర్తి జడ్పీ చైర్?పర్సన్? లోక్?నాథ్? రెడ్డి, పెద్దమందడి మేఘారెడ్డి, వనపర్తి కిచ్చా రెడ్డితో జూపల్లి అనుచరులు మాట్లాడారని, తమతో కలిసి కాంగ్రెస్ లో చేరనున్నట్లుగా తెలుస్తోంది.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి



**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**-సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు**

జగిత్యాల

వైద్య వృత్తి పవిత్రమైనదని, వైద్యుల సేవలు వెలకట్ట లేనివని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం గాంధీ నగర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ ,పెన్షనర్ల,టీ బీసీ జేఏసీ సంఘాల ప్రతినిధులు ఆ సంఘాల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి , ఎమ్మెల్యే సేవలను గుర్తు చేసేలా మెమోంటోలు అంద జేసీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా వైద్య శాఖ అధికారి పుప్పాల శ్రీధర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అందుబాటులో విద్యా,వైద్యాన్ని నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నామని, దవాఖానల్లో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వైద్యుల దినోత్సవం మూల కారకుడు అయిన పశ్చిమ ఔబీతీబతినిణ ముఖ్యమంత్రి గా పనిచేస్తూ వైద్య సేవలు ప్రజలకు అందించిన అయిన డాక్టర్ బి.సి.రాయ్ వలెనే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేత్ర వైద్యునిగా సైతం పనిచేస్తూ లక్షలాది మంది నిరుపేదలకు ఆపరేషన్లు చేసి కంటి చూపు నిచ్చారని కొనియాడారు. 60 ఏండ్లలో జరుగని అభివృద్ధి పనులుచరిత్రలో నిలిచి పోయేలా ఎమ్మెల్యే హయం లో జరిగాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,గౌరవ సలహాదారు జీఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి. యాకుబ్,నాయకులు మానాల కిషన్,పి.సతీష్ రాజు,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఎక్బాల ్,కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చాలా కాలం తరువాత వస్తున్న అందమైన సినిమా 'శాంతల'.. ప్రముఖ నిర్మాత కె. యస్. రామారావు



కర్ణాటక రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో జరిగిన యధార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన పిరియాడికల్ చిత్రం 'శాంతల'. యిర్రంకి సుబ్బలక్ష్మి సమర్పణలో ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై నూతననటుడు నిహాల్ కోదాటి హీరోగా, ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్‌లో అంతర్జాతీయంగా మంచి పేరు తెచ్చుకున్న ఆశ్లేష ఠాకూర్ హీరోయిన్‌గా శేషు పెద్దిరెడ్డి దర్శకత్వంలో డా.యిర్రంకి సురేష్ నిర్మించారు. "సీతారామం" వంటి బ్లాక్‌బస్టర్ మ్యూజిక్ అందించిన విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు మ్యూజిక్ చేయడం విశేషం. ఈ సినిమాలోని రెండు పాటలను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో శనివారం మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుతో ముచ్చటించారు.

ముందుగా దర్శకుడు శేషు మాట్లాడుతూ...

ఈ కథను నేను కే.ఎస్. రామారావుగారికి చెప్పగానే, ఆయన చాలా బాగుంది శేషు, పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి తీసుకురా.. నేను తీస్తాను అన్నారు. దాదాపు సంవత్సరంన్నర తిరిగాను. నన్ను నమ్మి ఈ అవకాశం ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినిమాలోని అన్ని క్రాఫ్ట్‌ల విషయంలో ఆయన కేర్ తీసుకుని, ఇలా చేయాలి.. అలా చేయాలి అంటూ సలహాలు ఇస్తూ.. సినిమా అద్భుతంగా రావటానికి కారకులయ్యారు. ఇందుకు ఆయనకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను అన్నారు.

డీఓపీ రమేష్ ఆర్ మాట్లాడుతూ...

నాకు ఈ చిత్రానికి పనిచేసే అవకాశం ఇచ్చిన నిర్మాత కె.యస్. రామారావు గారికి, దర్శకులు శేషు గారికి థ్యాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది అన్నారు.

ఎడిటర్ శశాంక్ ఉప్పుటూరి మాట్లాడుతూ...

ఇది నాకు తొలి అవకాశం అయినా దర్శకులు శేషు గారు, నిర్మాత రామారావు గారు నాకు కావాల్సినంత ఫ్రీడం ఇచ్చారు. అలాగే నాకు సహకరించిన ఇతర టెక్నీషియన్స్ అందరికీ రుణపడి ఉంటాను అన్నారు.

సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ...

ఈ సినిమాలో నేను కూడా ఒక భాగమైనందుకు గర్వంగా ఫీలవుతున్నాను. ఇది సంగీతం, నృత్యం కలగలిపిన క్లాసికల్ మ్యూజిక్ మూవీ. దర్శకులు శేషుగారు ఈ స్క్రిప్ట్ విషయంలో చాలా క్లారిటీగా ఉండటం వల్ల నాకు మంచి సంగీతం ఇవ్వడం ఈజీ అయ్యింది. తెలుగు సినిమాకు పిల్లర్స్ వంటి వ్యక్తుల్లో ఒకరైన కె.యస్. రామారావు గారి సినిమాలో నేను పనిచేయడం నిజంగా గర్వంగా ఫీలవుతున్నా. ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్‌లు అందరూ చాలా కష్టపడి పనిచేశారు. అందరికీ ధన్యవాదాలు అన్నారు.

హీరో నిహాల్ మాట్లాడుతూ...

మా టీం అందరూ ఎక్కువ పనిచేస్తారు.. తక్కువగా మాట్లాడతారు. ఇది నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న సినిమా. రామారావు గారి ఆఫీస్‌లో శేషుగారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంప్రెస్ అయ్యాను. ఈ సినిమాలో నేను భాగం అయినందుకు హ్యాపీగా ఉంది. ఇది పాత, కొత్త నటులు, టెక్నీషియన్స్ కలయికలో వస్తున్న సినిమా. కె.యస్. రామారావు గారు వంటి లెజెండ్ మా వెనకాల ఉండటం మాకు మరింత ధైర్యాన్నిచ్చింది. సీతారామం వంటి బ్లాక్ బస్టర్‌కు సంగీతం అందించిన విశాల్ చంద్రశేఖర్ గారు మా సినిమాకు సంగీతం సమకూర్చడం చాలా చాలా లక్కీగా ఫీలవుతున్నా. హీరోయిన్ అశ్లేష తెలుగు రాకపోయినా ప్రతి డైలాగ్‌ను రాసుకుని, దాని అర్థం తెలుసుకుని మరీ నటించింది. ఇది ఆమె క్యారెక్టర్ చుట్టూ తిరిగే సినిమా అన్నారు.

## ఆసక్తి రేకెత్తించేలా 'సర్కారు నౌకరి' ఫస్ట్ లుక్




దర్శకేంద్రుడు కే.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్.కె టెలీ షో ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో "సర్కారు నౌకరి" అనే నూతన చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సింగర్ సునీత తనయుడు ఆకాష్ ఈ సినిమాతో హీరోగా తెరకు పరిచయం కాబోతోన్నారు. భావనా వళపండల్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు.

తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. సర్కారు నౌకరి అంటూ రాబోతోన్న ఈ మూవీ ఫస్ట్ లుక్ ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మేకర్లు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్‌లో హీరో సైకిల్ మీద కనిపిస్తుండటం.. బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న చెట్టుకి ఓ డబ్బా వేలాడటం, దానిపై 'పెద్ద రోగం చిన్న ఉపాయం' అని రాసి ఉండటం ఇవన్నీ కూడా సినిమా మీద మరింత ఆసక్తిని పెంచేస్తున్నాయి.

హీరో ఆకాష్ కూడా ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుంది అని ఈ ఫస్ట్ లుక్‌తో మేకర్లు వదిలిన క్యాప్షన్ చూస్తుంటే సినిమాలో కథ ఎంతో లోతుగా, బలంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు.

ఈ చిత్రంలో ఆకాష్, భావనా వళపండల్,తనికెళ్ల భరణి,సూర్య,సాయి శ్రీనివాస్ వడ్లమాని,మణిచందన,రాజేశ్వరి ముళ్లపూడి,రమ్య పొందూరి,త్రినాథ్ నటీనటులు.

# హను-మాన్ సంక్రాంతికి విడుదల

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్నతొలి చిత్రం 'హను-మాన్'. ట్యాలెంటెడ్ హీరో తేజ సజ్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం కొత్త విడుదల తేదిని ఖరారు చేశారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాన్ని జనవరి 12, 2024న సంక్రాంతికి విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.ఈ సినిమా మాసీవ్ అ&ఎ వర్క్ ఉండటం వల్ల జాప్యం జరుగుతోంది. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించిన విఎఫ్ఎక్స్ వర్క్‌పై నిపుణుల బృందం పని చేస్తోంది. మేకర్స్ రాజీపడకుండా రూపొందిస్తున్నారు

హై-బడ్జెట్ చిత్రాల లాగ్ థియేట్రికల్ రన్ కోసం మంచి సీజన్, ఫెర్ఫెక్ట్ విడుదల తేదీ అవసరం. సంక్రాంతి అతిపెద్ద సీజన్. మిగిలిన పనులు కోసం, సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రమోట్ చేయడానికి కూడా కావాల్సిన సమయం దొరుకుతుంది. విడుదల తేదీ పోస్టర్‌లో హీరో తేజ సజ్జ చేతిలో హనుమాన్ జెండాతో ఒక కొండపై నుండి మరొక కొండకు దూకడం కనిపిస్తుంది. ఇది హనుమంతుని ఆశీర్వాదంతో సూపర్ పవర్స్ ని కలిగిన అండర్‌డాగ్ ని చూపుతుంది.అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్‌తో విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఆర్ట్ వర్క్ కూడిన హనుమాన్ చాలీసా కూడా మంచి ఆదరణ పొందింది.హను-మాన్ తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్ , జపనీస్‌తో సహా పలు భారతీయ భాషలలో పాన్ వరల్డ్ విడుదల కానుంది.

హను-మాన్ "అంజనాద్రి" ఊహాత్మక ప్రదేశంలో సెటప్ చేయబడింది. కథానాయకుడు హనుమంతుని శక్తులను పొంది అంజనాద్రి కోసం ఎలా పోరాడాడనేది చిత్ర కథాంశం. సినిమా కాన్సెప్ట్ యూనివర్సల్‌గా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఉంది.ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు.శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.ఈ అద్భుతమైన చిత్రానికి శివేంద్ర సినిమాటోగ్రఫీ అందించగా.. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్.

తారాగణం: తేజ సజ్జా, అమృత అయ్యర్, వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, సత్య, రాజ్ దీపక్ శెట్టి తదితరులు



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950